జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 13 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 140 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.26, సూర్యాస్తమయం 6.29, చంద్రోదయం చంద్రాస్తమయం 4.16-4.43 బహుళ ద్వాదశి సా. 2.00 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 12.22 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 4.35 వరకు తదుపరి ధృతి కృతిక సా.4.11 వరకు తదుపరి వణజి రా.2.00 వరకు తదుపరి శకుని

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

## 2027 జనాభా లెక్కల తర్వాత భారత ఎన్నికల ముఖచిత్రమే మారనుందా?

- లేటెస్ట్ స్టడీ ఏం చెబుతుందంటే?
- 2027 జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్
- లోక్‌సభ సీట్లు 543 నుంచి 824కు పెరిగే అవకాశం ఉందన్న ఆర్థికవేత్తలు
- ఓటింగ్ పెంచేందుకు కీలక సూచనలు




## ఐక్యంగా పోరాడదాం



- మోదీ సర్కార్‌పై ప్రజల్లో ఆగ్రహం
- వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం: రాహుల్ గాంధీ
- వచ్చే ఎన్నికల్లో పోలింగ్ నిష్పక్షపాతంగా జరగకపోవచ్చు
- విమర్శలనే విమర్శలు మింగే నీలకంఠుడిని నేను
- ఇండియా కూటమి మీటింగ్‌లో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



## పోరాటం ఆగదు.. మోసాలను నిలదీస్తాం

- ఆ హామీలు ఏమయ్యాయి బాబూ?
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- రెండేళ్ల 'నారాసుర' పాలన–రాష్ట్రానికి, ప్రజలకు వెన్నుపోటు.. ర్యాలీలు ప్రజాగ్రహానికి అద్దం పట్టాయి
- "రైతులను మోసం చేశారు, మహిళలను మోసం చేశారు
- యువతను మోసం చేశారు, విద్యార్థిని మోసం చేశారు.
- "ఈ రెండేళ్లలో రాష్ట్రం చూసింది అభివృద్ధి కాదు... పచ్చి అబద్ధాల ప్రచారం.

## అన్నీ తాకట్టు పెట్టేవాళ్లకు మాట్లాడే
# అర్హత లేదు




- డబుల్ ఇంజిన్ సర్కార్ ఫలితాలు చూస్తున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం
- అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు
- 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో చంద్రబాబు

**అమరావతి**

స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి, ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసు, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి - మిగతా 3లో



## మళ్లీ మొదలైన ఎల్ నినో

- ఈ వర్షాకాలంలో మరింత బలపడే ఛాన్స్ : ఐఎండీ
- పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్ నినో పరిస్థితులు
- నైరుతి రుతుపవనాల కాలంలో ఇవి మరింత బలపడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

## బంకుల్లో పెట్రోల్, డీజిల్ అమ్మకాలపై ఆంక్షలు

- సంక్షోభం వేళ కేంద్రం కీలక నిర్ణయం
- పశ్చిమాసియాలో అంతకంతకు ముదురుతున్న యుద్ధం
- హార్మూజ్ జలసంధి మూసివేతతో ముడి చమురు రవాణాకు ఇబ్బందులు

# గ్రామాల నుంచే నాయకత్వం రావాలి



- ప్రజలు మాకు కేవలం అధికారం ఇవ్వలేదు
- బాధ్యత అప్పగించారు: పవన్ కల్యాణ్
- కూటమి ఏర్పడింది బాధ్యతలు పంచుకునేందుకు
- జనసేన 21 స్థానాలకు పరిమితమైతే విమర్శించారు, కానీ వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించాం
- గ్రామ సమస్యలకు ఆ గ్రామంలోనే పరిష్కారం దొరకాలి

**అమరావతి**

"ఒక వ్యవస్థ బలహీనపడినప్పుడు కోల్పోయేది డబ్బు కాదు, ప్రజల నమ్మకం. వ్యవస్థ న్యాయం చేయకపోతే అన్నీ సమస్యలే. అహంకారం, విధ్వంసంపై ప్రజాస్వామ్యం సాధించిన చారిత్రక విజయం ఇది" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. కులాలు, ప్రాంతీయత పరిమితులు దాటితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీ పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పడిందని, ఇది అధికారం పంచుకోవడానికి కాదు, బాధ్యతలు పంచుకోవడానికి అని ఆయన చెప్పారు. తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో 'రెండేళ్ల నమ్మకం–అభివృద్ధి, సంక్షేమం' నినాదంతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తాను పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టాక - మిగతా 3లో

# రాష్ట్రవ్యాప్తంగా మోగిన బడి గంట



- తొలిరోజు పండుగ వాతావరణంలో స్కూళ్లకు పిల్లలు
- వేసవి సెలవుల అనంతరం తెరుచుకున్న పాఠశాలలు
- తొలిరోజు పండుగ వాతావరణంలో బడులకు పిల్లలు హాజరు
- కొత్తగా బడికి వచ్చిన చిన్నారులకు చాక్లెట్లు పంచిన టీచర్లు
- మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

**అమరావతి**

వేసవి సెలవుల అనంతరం కొత్త విద్యా సంవత్సరం మొదలైంది. తొలిరోజు పండుగ వాతావరణంలో పాఠశాలలు తెరుచుకున్నాయి. విద్యార్థులు పెద్ద సంఖ్యలో బడులకు హాజరయ్యారు. టీచర్లు వారిని ఆప్యాయంగా ఆహ్వానించారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు నేడు పునఃప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద సందడి నెలకొంది. 2026 – 27 విద్యా సంవత్సరం తొలిరోజే, బడులకు పిల్లలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కర్నూలులో కొత్తగా బడికి వచ్చిన చిన్నారులను ఉపాధ్యాయులు ఆటపాటలతో ఆహ్వానించారు. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపాన ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పునఃప్రారంభం పండుగ వాతావరణంలో జరిగింది. నంద్యాలకు చెందిన సేవా సంస్థ 'మన ఊరు – మన బడి– మన బాధ్యత' పేరిట బాలికలకు స్వాగతం పలికింది. డ్రమ్ములు - మిగతా 3లో

## నీట్ రీ ఎగ్జామ్‌లో మార్పులు

- రఫ్ వర్క్ పేజీల రెట్టింపు
- సమయాన్ని పెంచిన ఎన్‌టీఏ
- పరీక్ష ప్రారంభానికి ముందు, ముగిసిన తర్వాత ఇన్విజిలేషన్ ప్రక్రియకు పెంచిన సమయం ఉపయోగపడుతుందని వెల్లడి
- రఫ్ వర్క్ కోసం ఇచ్చే పేజీలను రెట్టింపు చేసినట్లు వివరణ



# సూపర్ సిక్స్ సూపర్ మోసంగా మారింది..
# ప్రజల ఆశల్ని కూటమి ప్రభుత్వం ఛిద్రము చేసింది

**రెండేళ్ల పాలనలో ప్రజలకు చేసింది వెన్నుపోటే -- చంద్రబాబు ప్రభుత్వంపై నైరుతి రెడ్డి ఫైర్.**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన**




**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, గుంతకల్లు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, సమన్వయ కర్త వై. వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు అనంత పురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు గుంతకల్లు పట్టణం లో చంద్రబాబు కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా “వెన్నుపోటుకు రెండేళ్లు” పేరుతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమం వైఎస్ఆర్ క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభ మైన పొట్టి శ్రీరాములు సర్కిల్ మీదుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వేలాది మంది పార్టీ శ్రేణులు, మహిళలు, యువత, రైతు లు, కార్మికులు, సామాన్య ప్రజలు పాల్గొని కూటమి ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం “అబద్ధపు హామీలు, మోసపూరిత హామీలు, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాలతో అధికా రంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం రెండేళ్లలో రాష్ట్ర ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు. యువతకు ఉద్యో గాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు, రైతులకు భరోసా లేదు, మహిళలకు రక్షణ లేదు, విద్యార్థులకు భవిష్యత్తు లేదు” అని తీవ్రంగా విమర్శిం చారు. కార్మికుల పొట్టకొట్టే ప్రభుత్వం అన్నారు. మెగా డీఎస్సీ పేరుతో యువతీ, యువకులను నమ్మించి ధగా డీఎస్సీ చేసి నట్టేట వెన్ను పోటు పొడిచారు అన్నారు. “ప్రతి ఇంటికీ సంక్షేమం అందించిన వైఎస్ జగన్ పాలనను నిలిపివేసి, ప్రజల నోటికాడి ముద్దను లాక్కున్న ప్రభుత్వం ఇది. పథకాలను రద్దు చేసి, ధరలను పెంచి, పన్నుల భారం మోపి ప్రజల ను ఆర్థికంగా దెబ్బతీసింది. రెండు సంవత్సరాలుగా ప్రజలకు చేసింది అభివృద్ధి కాదు. మోసం,ద్రోహం, వెన్నుపోటు మాత్రమే” అని మండిపడ్డారు. “రైతు ఏడుస్తున్నాడు, యువకుడు నిరుద్యోగిగా తిరుగుతున్నా డు, మహిళలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతోన్నారు. కార్మికుడు ఉపాధి కోసం పోరాడుతు న్నాడు. కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ప్రచారాలకే పరిమితమై ప్రజా సమస్యల ను పూర్తిగా విస్మరించింది” అని ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు త్వరలోనే ప్రజలే తగిన గుణపాఠం చోపుతారు అన్నారు. ప్రజల పక్షాన పోరాడే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని, ప్రతి గ్రామంలో,ప్రతి వీధిలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తాం” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ,మండల అధ్యక్షులు, రాష్ట్ర,జిల్లా నాయకులు, నియోజకవర్గం అనుబంధ విభాగల అధ్యక్షు లు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జ్లు,మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ పట్టణ, మండల కమిటీ సభ్యులు, వార్డ్,గ్రామా అధ్యక్షులు, కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలు,వైస్ జగన్ వైవీర్ అభిమానులు పాల్గొన్నారు.

## కలచట్ల గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను కల్పించండి

-కలచట్ల గ్రామస్తులు వినతి




**ప్యాపిలి ప్రజా జ్యోతి జూన్ 12:** మండలంలోని కల చెట్ల గ్రామంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాల మరియు నివాసాల పరిసర ప్రాంతాల్లో మురుగునీరు వీధుల్లో నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. నివాసాల మధ్యగా మురుగునీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో బురద, నీటి నిల్వలు అధికంగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు జారిపడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. మురుగునీటి నిల్వల కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం నెలకొన్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వాపోయారు.అందువల్ల గ్రామంలో శాశ్వత డ్రైనేజీ కాలువలను నిర్మించి మురుగునీటి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని గ్రామస్థులు స్పెషల్ ఆఫీసర్తో పాటు గ్రామపం చాయతీ అధికారులను కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ ఏర్పాటు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా




**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** పట్టణంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిం చాలని విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఏడిఈ నాగేంద్ర కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని డి2 పరిధిలో ఉన్న ట్రావెల్స్ బంగ్లా, మస్తాన్ పేట, పోటర్ లైన్ పలు ప్రాంతాలలో కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి దాదాపు గా రెండు సంవత్సరాలు పైబడి అవుతున్న ఇంతవరకు విద్యుత్ తీగలు లాగలేదు ఈ కారణంగా గతంలో ఉన్న విద్యుత్ పోల్స్ తీగలు చాలా క్రిందికి వేలాడుతున్నాయి ఈ ప్రాంతంలో నిరంతరం జన సంసారంతో రద్దీగా ఉంటుంది అనేకసార్లు గాలికి విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ అయ్యి కిందికి పడిపోయా యి చాలామంది ప్రజలు రెప్పపాటులో ప్రమాదం నుంచి బయటపడ్డారు. లేదంటే ప్రాణాలు కోల్పోయే వారు విద్యుత్ అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతే తప్ప అధికా రులు విద్యుత్ సమస్యలు పరిష్కరా.. అన్నారు. వేలాది రూపాయలు ప్రజల వద్ద నుండి విద్యుత్ బిల్లుల రూపంలో అలాగే అదనపు చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారు కానీ ప్రజాక్షేమం మర్చిపోయారు ఈ సమస్య లు పరిష్కరించాలని గతంలో కూడా సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో అనేకసార్లు ఢీ 2 ఏఈ రఘునాథ్ కి, పై అధికారు లకు వినతి పత్రాలు ఇచ్చిన సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాలేదు ఇప్పటి కైనా విద్యుత్ అధికారులు తక్షణమే కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కసాపురం రమేష్, సురేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, అబ్దుల్లా, శాష, జ్యోతి, సూరి, రాము, ఈరన్న ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ.





**ప్యాపిలి ప్రజాజ్యోతి జూన్ 12:** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్యాపిలి మండలంలోని 27 మంది దివ్యాంగ (ప్రత్యేక అవసరాలు గల) పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మండల విద్యాశాఖాధికారులు (వీజూం) కె. మహేశ్వర రెడ్డి , శ్రీ ఎస్. వెంకటేశ్వర నాయక్ గారి చేతుల మీదుగా వివిధ రకాల సహాయక ఉపకరణాలను ఘనంగా పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన దివ్యాంగ పిల్లల అవసరాలకు అనుగుణంగా వీల్ చైర్స్, రోలేటర్లు, అంధ విద్యార్థులకు బ్రెయిలీ కిట్స్,
అలాగే బుద్ధిమాంద్యం ఉన్న పిల్లల మానసిక వికాసానికి ఉపయోగపడే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను ఈ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల కోసం అందిస్తున్న ఈ పరికరాలను తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించాలని కోరారు. వీటి సహాయంతో పిల్లలను రెగ్యులర్‌గా పాఠశాలలకు పంపించి, వారు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భౌతిక లోపాలు చదువుకు అడ్డంకి కాకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకరణాలు అందుకున్న దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులతో పాటు ప్రత్యేక ఉపాధ్యాయులు: రమేష్ నాయుడు, ప్రసాద్ నాయుడు బీసీ స్కూల్ ఉపాధ్యాయులు మరియు సీఆర్‌పీలు (జ్ఞాం): నవీన్, రామాంజనేయులు, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.


# తెలుగు నాటకరంగం నాటక రచయిత నటుడు

**తాళాబత్తుల వెంకటేశ్వరరావు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 12.** తెలుగునాటక రంగం కేవలం వినోదం మాత్రమే కాదని, సామాజిక సమస్యలు, నైతికవిలువలు, మానవ సంబంధాలను స్పృశిస్తూ సామాజిక మార్పుకు ఎంతో దోహద పడుతున్నదని నాటక రచయిత, రంగస్థల నటులు తాళాబత్తుల వెంకటేశ్వరరావుఅన్నారు. పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సాహితీ కార్యక్రమం లో తెలుగు నాటక రంగం - మానవీయ కోణం అను అంశం పై తాళాబత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘసంస్కరణ, మూఢనమ్మకాలు, సామాజిక, ఆర్థిక సమానత్వం కొరకు అభ్యుదయ నాటకాలు ఎన్నో వచ్చాయన్నారు. “కన్యాశుల్కశీ “నాటకం పురుషుడు కన్యకు శుల్కశీ ఇచ్చి పెండ్లి చేసుకునే విధాన్నాన్ని, “ వరవిక్రయం “ కన్య పురుషుడుకి శుల్కశీ ఇచ్చే విధానాన్ని, “చింతామణి” వ్యభిచారం వృత్తిని, “మధుసేవ “ మద్యపానాన్ని వ్యతిరేకిస్తూ నాటకాలు వచ్చాయన్నారు. తాను కుటుంబ విలువలు, అనుబంధాలు, మానవీయ విలువలు ప్రధాన అంశం తో నాటికలు రచించి పాలకొల్లు నటీ నట సంక్షేమ సమాఖ్య పేరుతో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. నన్ను నటుడుగా, రచయితగా తీర్చిదిద్దిన పాలకొల్లు నాటకరంగానికి, ముఖ్యంగా మా గురువు కత్తుల రామ్మోహన రావు కు జీవితాంతం కృతజ్ఞతలు తో ఉంటానని అయన పేర్కొన్నారు. ఈ సాహితీ సభకు రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం స్వాగతించారు. ఇటీవల దివంగతులైన రసధుని సలహా మండలి సభ్యులు మాడభూషి కృష్ణ ప్రసాద్ కు ఈ సాహితీసభ సంతాపంతెలియజేసింది. తదనంతరం ముఖ్యఅతిధి హరివిల్లు అధ్యక్షులు వంగా నరసింహ రావు, ఆంధ్రప్రదేశ్ నాటకపరిషత్ ల ప్రధాన కార్యదర్శి జవ్వాది దాశరదీ శ్రీనివాస్, వీరవాసరం నాటక కళా పరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి డా. పేరిచర్ల సత్య ప్రతాప్ రాజు, సీనియర్స్ సిటిజెన్స్ ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి, రసధుని కార్యదర్శి మామిడి శెట్టి శ్రీనివాస్, చల్లా అన్నపూర్ణేశ్వరరావు లు తెలుగునాటకరంగం లో పాలకొల్లు నాటకరంగం చేస్తున్న కృషి ని కొనియాడారు. ముఖ్య వక్తను రసధుని కార్య వర్గం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమం లో... కలిదిండి వెంకట పతి వర్మ, గంటా ముత్యాల రావు నాయుడు. చేగొండి రంగారావు, కానుకొలను శ్రీనివాస్, భట్టిప్రోలు సత్యనారాయణ, అడ్డాల వాసుదేవ రావు, రాయి సూరిబాబు,ర్యాలీ విష్ణుమూర్తి, కోలాటి పెద్దిరాజు, వామనమూర్తి, వడ్లమాని హరికృష్ణ, ముక్కు బాబు గంధం కుమారస్వామి రాజా, కొల్లి నరసింహ మూర్తి,యర్రమిల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు బొలిశెట్టి మంగయ్య నాయుడుకు పితృవియోగము.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి. కొట్టి రామం. జూన్ -12.** పోడూరు మండలం వేడంగి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకులు బొలిశెట్టి మంగయ్య నాయుడుకు పితృ వియోగం కలిగింది. మంగయ్యనా యుడు తండ్రి గ్రామ పెద్ద అయిన బొలిశెట్టి గణేశ్వర రావు (92) నాలుగు రోజుల క్రితం అస్వస్థత కు గురై చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం వేడంగి లోని వారి నివాస గృహం వద్ద కన్నుమూశారు. తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు వేడంగి గ్రామస్థులు గణేశ్వరరావు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. బొలిశెట్టి గణేశ్వరరావుకు ఏకైక కుమారుడు అయిన మంగయ్యనాయుడును పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.

# విద్యుత్ మరమ్మత్తులు కారణంగా నేడు విద్యుత్ అంతరాయం



**లగుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ఏడి నాగేంద్ర కుమార్ ఆదేశాల మేరకు విద్యుత్ 33/11 కెవి ఉపకేంద్రము నందు విద్యుత్ శాఖ వారు చేపడుతున్న మరమ్మతులు కారణంగా శనివారము నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పట్టణంలోని మిల్ కాలనీ, టీవీ స్టేషన్, అంబేద్కర్ నగర్ కాలనీ, సోనియా కాలనీ, జగ్జీవన్ రామ్ కాలనీ, వాల్మీకి సర్కిల్ తిమ్మాపురం, నక్కన్నదొడ్డి గ్రామాల నందు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు కావున వినియోగదారులు సహకరించాలని ఎఈ ప్రసన్నకుమార్ శుక్రవారం తెలియజేశారు.

# పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్ సేవా భావానికి సలాం

**శ్రమతో వెలిగిన బడి**
**భగత్ సింగ్ బాటలో యువత**



**హాలహర్వి జూన్ 12, ప్రజా జ్యోతి :-** హాలహర్వి మండల పరిధిలోని పచ్చారపల్లి గ్రామం లో శుక్రవారం పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల ఆవరణలో శ్రమ దాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం,గడ్డి పిచ్చి మొక్కలను యువకులు స్వచ్ఛందంగా కదిలి వచ్చి తొలగించారు."మన దేశం మన బాధ్యత ,మన ఊరు - మన బాధ్యత" అనే నినాదంతో భావితరానికి స్వచ్ఛ మైన పరిసరాలను అందించేందుకు కృషి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వన్నూర్ స్వామి పచ్చారపల్లి భగత్ సింగ్ యూత్ జనార్ధన, రంగన్న, రాజశేఖర్, చంద్ర, గోపాల్, రమేష్, ఈరన్న, బిమేష్, శివకుమార్, వినోద్, మనోజ్, చిన్న, మహి, వీరేష్, అశోక్, శివ తదితర యువకులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాలను శుభ్రపరిచారు. గ్రామ అభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి , ప్రజలు సంక్షేమానికి సేవా దృక్పథం తో ఎన్నో కార్యక్రమాలు చేశామని తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో మీరు చేసిన శ్రమదాన సేవ మరువలేనిది. మీ శ్రమతో మా బడి కొత్త కళ సంతరించుకుంది. భగత్ సింగ్ యూవత చెమట చుక్కలతో చదువుల బడికి మెరుపు ,పాఠశాల శుభ్రతకు నడుం బిగించిన పచ్చారపల్లి భగత్ సింగ్ యువతకు అభినందనలు మీ సేవ స్ఫూర్తి మా విద్యార్థులకు ఆదర్శం అని తెలియజేశారు.

# పీఎం జన్మన్ ఇళ్ల నాణ్యతపై విచారణ జరపాలి

**గండి కొత్తగూడెంలో సమస్యల పరిష్కారానికి సీపీఎం డిమాండ్**
**డిప్యూటీ ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత**



**కూనవరం, జూన్ 12 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం గండి కొత్తగూడెం గ్రామంలోని పీఎం జన్మన్ గృహ నిర్మాణాల నాణ్యతపై వెంటనే విచారణ జరిపి, లోపాలను సరిదిద్దాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీఓ ఎం.వి.వి.ఎస్. ప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు పొడియం రామారావు మాట్లాడుతూ గ్రామంలో నాలుగు సార్లు గ్రామసభలు నిర్వహించినప్పటికీ ప్రజలు ప్రస్తావించిన సమస్యలకు ఇప్పటివరకు పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు, గృహ నిర్మాణాలు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని విమర్శించారు. పీఎం జన్మన్ కాలనీలో ఇటీవల నిర్మించిన ఇళ్ల పైకప్పులు వర్షాలకు కారుతున్నాయని, నాసిరకం నిర్మాణ సామగ్రి వినియోగం వల్ల భవనాలు ప్రమాదకరంగా మారాయని ఆరోపించారు. లబ్ధిదారులకు అప్పగించకముందే ఇళ్లు శిథిలావస్థకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కొండరెడ్డి గిరిజనులు గ్రామసభల్లో పలుమార్లు సమస్యలను ప్రస్తావించినప్పటికీ ఏ అధికారి గ్రామాన్ని సందర్శించి పరిశీలించలేదని ఆరోపించారు. దీంతో కాలనీలో నివసించాల్సిన కుటుంబాలు భయాందోళనలకు గురవుతున్నాయని తెలిపారు. నిర్మాణాల నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించి, లోపభూయిష్ట ఇళ్లను కాంట్రాక్టర్ల ఖర్చుతో మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామంలో కొత్త చేతి పంపు ఏర్పాటు చేయడంతో పాటు పాత బోర్లకు కేసింగ్ పనులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. రేషన్ బియ్యాన్ని గ్రామానికే అందజేస్తామని గతంలో హామీ ఇచ్చి, ప్రస్తుతం 7 కిలోమీటర్ల దూరంలోని పెద్దార్కూర్ గ్రామానికి వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, బాబు బొరయ్య, మాజీ సర్పంచ్ మడకం నాగమణి, మండల కమిటీ సభ్యులు తెల్లం తమ్మయ్య, తొండ లక్ష్మణ్, ఉయ్క కన్నయ్య, కన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరోసారి కుంజా శ్రీను ఎంపిక**
**ఆదివాసీ హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటం: కుంజా శ్రీను**

**ఎటపాక, జూన్ 12 (ప్రజాజ్యోతి):** ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని జాతీయ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. పోలవరం జిల్లా గంగవరం మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర మహాసభల్లో ఈ ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడిగా కాకి మధు (ఏలూరు జిల్లా), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుంజా శ్రీను (పోలవరం జిల్లా), ఉపాధ్యక్షులుగా వాబా యోగి (శ్రీకాకుళం జిల్లా), వంతల నాగేశ్వరరావు (అల్లూరి సీతారామరాజు జిల్లా), సహాయ కార్యదర్శిగా కుంజం కృష్ణంరాజు (ఏలూరు జిల్లా), కోశాధికారిగా ఎడ్ల సూర్యనారాయణ (పార్వతీపురం మన్యం జిల్లా) ఎన్నికయ్యారు. వీరితో పాటు వివిధ జిల్లాలకు చెందిన మరో 20 మంది నాయకులను కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల పరిరక్షణ, ప్రత్యేక చట్టాల అమలు, రాజ్యాంగ హక్కుల సాధన కోసం తుదిశ్వాస వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి, సాంస్కృతిక అస్తిత్వ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భూ పరాధీనత నిరోధక చట్టం, పేసా చట్టం, అటవీ హక్కుల చట్టాల అమలులో జరుగుతున్న నిర్లక్ష్యంపై ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆదివాసీ ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా జాతి హక్కుల సాధన కోసం చట్టసభల్లో గళం విప్పాలని ఆయన కోరారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి మునిసిపల్ జనరల్ ఫండ్ నిధులను మళ్లించడాని వ్యతిరేకిస్తూ మున్సిపల్

**కమిషనర్ కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వినతి**



**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ధర్మవరం రైల్వే గేట్ దగ్గర అండర్ బ్రిడ్జి రైల్వే నిర్మాణానికి మునిసిపల్ జనరల్ ఫండ్ ను దాదాపుగా 5 కోట్లు రూపాయల నిధుల ను మళ్లించడాని వ్యతిరేకిస్తూ వాటిని నిలుపుదల చేసి ప్రభుత్వం ద్వారా మ్యాచింగ్ గ్రాంట్ నిధులను తీసుకుని రావాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో శనివారం మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి కి, గుంతకల్లు రెవెన్యూ డివిజన్ అధికారి ఆర్డిఓ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో 37 వార్డుల నుండి ఇంటి పన్ను, కొళాయి పన్ను, టౌన్ ప్లానింగ్ పర్మిషన్ ద్వారా వివిధ రకాల పన్నుల ద్వారా ప్రతి సంవత్స రం ప్రజల నుండి కోట్ల రూపాయలను వసూలు చేయడం జరుగుతున్నది. ఈ నిధులను పట్టణ అభివృద్ధికి వివిధ కాలనీలలో ప్రజల మౌలిక సదుపాయాలు కల్పిం చడానికి ఉపయోగించాలి కానీ మునిసిపల్ అధికారులు స్పెషల్ ఆఫీసర్ అనాలోచిత నిర్ణయాల వలన గుంతకల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలకు మౌలిక సదుపాయా లను కల్పించడంలో పూర్తి వైఫల్యం చెందినారు. ప్రజల నుండి పన్నుల రూపంలో వచ్చిన నిధులు ( జనరల్ ఫండ్ నిధులను) స్థానిక అవసరాలకు వివిధ కాలనీల లో రోడ్లు కాలువలు మంచినీటి పైపులైన్లకు వీధి దీపాలకు పార్కుల డెవలప్మెం ట్ కు అత్యవసర అభివృద్ధి కి ఖర్చు పెట్టవలసి ఉన్నది. కానీ జనరల్ ఫండ్ నిధులన్నిటిని ధర్మవరం రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి రోడ్డు నిర్మాణానికి అక్కడ స్థలాలను కోల్పోతు న్న 11 మంది ప్రజలకు మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులను మళ్లించి రైల్వే మ్యాచింగ్ గ్రాండ్ కు ఇవ్వడా ని పట్టణ పౌర సమాజం పూర్తిగా వ్యతిరేకించడం జరుగుతున్నది. కావున రైల్వే మ్యాచింగ్ గ్రాంట్ కు నిధులు అవసరమైతే ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేయిం చాలి గాని మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులను ఉపయోగించడం వలన పట్టణ అభివృద్ధి కార్యక్రమా లు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడినది. దీనివలన పట్టణములో ఎక్కడ చూసినా వివిధ కాలనీలలో రోడ్లు డ్రైనేజీ మంచినీటి అవసరా లను నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం జరుగు తున్నది. పట్టణ శివారు ప్రాంతాల్లో నివసించు ప్రజల కు మౌలిక సదుపాయాలను కల్పించమని అనేకసార్లు అర్జీలు ఇచ్చిన స్పందించని అధికారులు మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి జనరల్ ఫండ్ నిధులను మరలించడం అంటే చట్టానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడమే అవుతుందని తెలుపుతున్నాము. ఇప్పటికైనా అధికారులు తమ తప్పులను పొరపాట్లను పరిశీలించుకుని వెంటనే రైల్వే మ్యాచింగ్ గ్రాంట్ కు ఇవ్వదల చిన నిధులను ఇవ్వకుండా నిలుపుదల చేసి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువె ళ్లి అండర్ బ్రిడ్జి రైల్వే నిర్మాణానికి నిధులను మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరిని కోరుచున్నాము, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కమిటీ సభ్యులు రఘునాథ రెడ్డి, రామాంజనేయులు, ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రాందాస్, సభ్యులు నారాయణ, షేక్షావలి, భాష, మస్తాన్, నెట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగల జరుపుకుందాం: వై. భీమలింగ





**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్య శ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాలెం రాజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి వై భీమలింగ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాలెం రాజు గారు మాట్లాడుతూ జూలై 7 నాటికి ఎమ్మార్పీఎస్ ఆవిర్భ వించి 32 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ పురిటి గడ్డ అయినటువంటి ఈదుముడి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ అలాగే ఈదుముడి గ్రామంలో ప్రతిష్టా త్మకంగా చేపట్టనున్న మాదిగ ల పుణ్యక్షేత్ర నిర్మాణానికి శంకుస్థాపన ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక పండగల జరుపుతామని,రాష్ట్రశీ మొత్తం జూలై 7న ఈదుము డి గ్రామం వైపు చూసే విధంగా ఏర్పాటు చేయడం జరుగు తుందని కావున రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి మాదిగ పల్లె నుండి ఇంటికి ఒక్కరు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం చలో ఈదుముడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఈ మధ్యకాలంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నుకో బడిన సాలెం రాజు ని అలాగే ఎమ్మార్పీఎస్ జాతీయ అధికారి ప్రతినిధిగా ఎన్నిక కాబడిన వై. భీమలింగను ఎమ్మార్పీఎస్ నాయకత్వం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు, ఎర్రి స్వామి, మురళి, సంపత్, హరి రామాంజి, రమేష్ మనీ నాగరాజు పకీరప్ప నల్లారెడ్డి రామాంజనేయులు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య డిమాండ్**



**కూనవరం, జూన్ 12 (ప్రజాజ్యోతి):** తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలందరికీ కొత్త సామాజిక భద్రత పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య డిమాండ్ చేశారు. సీపీఎం కూటూరు గ్రామ పంచాయతీ స్థాయి పార్టీ సభ్యుల సమావేశం శీలం పిచ్చయ్య, సోడే శ్రీరాములు అధ్యక్షతన కూటూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాయం సీతారామయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వాలు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు.ప్రతి నెల పెన్షన్లు పంపిణీ చేస్తున్న సమయంలో పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు కొత్త పెన్షన్లు ఎప్పుడు వస్తాయోనని ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఆసరా పెన్షన్ పథకం పేరుకు మాత్రమే పరిమితమైందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఆసరా కల్పించలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు సంవత్సరానికి రూ.18 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ అమలుపై స్పష్టత లేదని పేర్కొన్నారు. మహిళలకు హామీలు ఇచ్చి మభ్యపెట్టడంలో ప్రభుత్వం ముందుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు సామాజిక భద్రత పెన్షన్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు మడకం నాగమణి, శాఖ కార్యదర్శి నూప రాజు, కట్టం ప్రభాకర్, పాయం శేఖర్, యు. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల మెజిస్ట్రేట్ విధులకు ఆటంకం కలిగించడం ఖండనీయం

**కోతులగుట్ట ఇంటి స్థలాల వివాదంలో అధికారిపై దౌర్జన్య ప్రవర్తన**

**చట్టాన్ని గౌరవించాలి -- ప్రజల ఆవేదన**





**కూనవరం జూన్ 12 ప్రజా జ్యోతి** కూనవరం మండలం జగ్గవరం గ్రామ పంచాయతీ పరిధిలోని కోతులగుట్ట గ్రామంలో కొనసాగుతున్న ఇంటి స్థలాల వివాదంపై గ్రామస్థుల వినతి మేరకు మండల మెజిస్ట్రేట్, కూనవరం 12-06-2026 తేదీన సాయంత్రం 5.00 గంటలకు విచారణ నిర్వహించారు. గ్రామస్థుల వాదనలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి చట్టబద్ధంగా తగిన నిర్ణయాన్ని గ్రామస్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తుష్టి భూపతి రావు, తుష్టి బొజ్జి, కారం రామకృష్ణ, సోడే వెంకటేశ్వర్లు తదితర గ్రామస్థులు గత 43 సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటూ ఇంటి పన్ను రశీదులు, విద్యుత్ బిల్లులు, ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి పట్టాలు వంటి ఆధారాలను సమర్పించారు. అయితే, కారం పార్వతి (భర్త: బాబు,)( మాజీ సర్పంచ్),మరియు మడకం మల్లికార్జునరావు (జె ఎల్ ఎం), జగ్గవరం గ్రామానికి చెందిన వ్యక్తులు ఎటువంటి ఆధారాలు సమర్పించకుండానే విధులు నిర్వహిస్తున్న మండల మెజిస్ట్రేట్ వారిపట్ల అనుచితంగా, దౌర్జన్యంగా ప్రవర్తించి అధికారిక విధుల నిర్వహణకు ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టమే అత్యున్నతం. అధికారుల నిర్ణయాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని చట్టబద్ధమైన అప్పీల్ లేదా ఫిర్యాదు ప్రక్రియ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. కానీ ప్రభుత్వ అధికారులను బెదిరించడం, అగౌరవపరచడం లేదా విధుల నిర్వహణకు ఆటంకం కలిగించడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. ఇలాంటి చర్యలు గ్రామ ప్రజల్లో భయాందోళనలు సృష్టించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉంది. ప్రభుత్వ అధికారుల పట్ల ఇటువంటి అనుచిత ప్రవర్తనను సమాజంలోని ప్రతి వర్గం ఖండించాల్సిన అవసరం ఉంది. మండల మెజిస్ట్రేట్, కూనవరం కి జరిగిన అగౌరవాన్ని తీవ్రంగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మరియు ప్రజలు కోరుతున్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని తాసిల్దార్ రమాదేవి రక్తదానం




**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు గల బ్లడ్ బ్యాంకు లో గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో గుంతకల్లు తాసిల్దార్ రమాదేవి తో పాటు రెవిన్యూ సిబ్బంది అలాగే మున్సిపల్ సిబ్బంది రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఏ ఒక్కరికైనా తారత మ్యాలు చూడకుండా ప్రాణం పోసే శక్తి ఒక రక్తదానానికి ఉందని రక్తానికి కులం గాని మతం గాని లేదని యువత స్వచ్ఛంద రక్తదానానికి సిద్ధం కావాలని అన్ని దానాల్లోకెల్లా గొప్పదానం రక్తదానమైనని ఎలాంటి అపోహలకు తావు లేకుండా 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అజేంద్రరావు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ పవిత్ర ప్రజ్ఞ, ల్యాబ్ టెక్నీషియన్లు సత్య, ఉమా సాయి, మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ప్రభాకర్, మున్సిపల్ అధికారులు వినయ్ కుమార్, ఆదినారాయణ, సుధీంద్ర పాల్, కిషోర్, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది జాషువా, హేమల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నామన పరమేశ్వరరావు జన్మదిన వేడుకలు





**తాళ్లపూడి, జూన్ 12,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుల ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు జన్మదిన వేడుకలను ఎన్ పి ఆర్ యూత్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎన్.పి ఆర్ పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ సెంటర్లో అభిమానులు ఏర్పాటు చేసిన కేకు ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు మరింత సేవ చేసేలా భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పలువురు ఆకాంక్షించారు.ఉదయం నుండి జిల్లా నుండి నాయకులు, అధికారులు, అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్వోకు వైకాపా బీఎల్ఏల జాబితా అందజేత

**ఓటర్ల సర్వేలో బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి**

**వైకాపా మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు**



**ఎటపాక, జూన్ 12 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) నూతన జాబితాను శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎమ్మార్వో కె. శ్రీనివాసరావుకు పార్టీ నాయకులు అందజేశారు. వైకాపా మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు, బీఎల్ఏలు కలిసి జాబితాను అధికారికంగా సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటర్ల ప్రత్యేక సర్వే కార్యక్రమం సుదీర్ఘ విరామం తర్వాత నిర్వహిస్తున్నందున బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ ఏజెంట్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో బీఎల్వోలు స్థానిక బీఎల్ఏల సహకారం తీసుకుంటే ఓటర్ల వివరాల సవరణ ప్రక్రియ తప్పుల్లేకుండా సాగుతుందని ఆకుల వెంకట రామారావు తెలిపారు. కార్యక్రమంలో ఎటపాక జడ్పీటీసీ ఉబ్బ సుస్మిత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోని కలిసిన తోవి టిడిపి నాయకులు



**కౌతాళం జూన్ 12 ప్రజా జ్యోతి** కౌతాళం ఎమ్మార్వోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రజనీకాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన తోవి టిడిపి నాయకులు సోమప్ప,గణేష్ కౌతాళం డిప్యూటీ తాసిల్దార్ గా ఉన్న రజనీకాంత్ రెడ్డికి పదోన్నతి పొంది తాసిల్దార్ గా ప్రభుత్వం నియమించడం జరిగింది.అందువలన శు క్రవారం రోజున రజనీకాంత్ రెడ్డిని కౌతాళం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసి శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తోవి టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో తోవి టిడిపి నాయకులు సోమప్ప, గణేష్,విజయ్ తదితరులు ఉన్నారు.

## దిగ్విజయంగా కూటమి రెండేళ్ల పరిపాలన

**నామా సురేంద్ర కుమార్**



**తాళ్లపూడి, జూన్ 12, ప్రజాజ్యోతి న్యూస్** స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ కూటమి ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తయిందని కొవ్వూరు నియోజకవర్గ తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని గాడిలోపెట్టి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన జరుగుతోందని, సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు పెన్షన్, తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్లు, మత్స్యకారులకు సంక్షేమం ఈ ప్రభుత్వం అందిస్తుందని, 20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తున్నాయని, డీఎస్సీ ద్వారా 16 వేల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో కూటమి మరింత బలమైన శక్తిగా ఎదుగు తుందన్నారు.

## చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతి



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూన్ 12** మండల కేంద్రంలోని బ్రహ్మంసాగర్(తెలుగు గంగ రిజర్వాయర్) కు బతుకు దెరువు కోసం చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృత్యువాత పడ్డాడు,వివరాల్లోకెళితే బ్రహ్మం గారి మఠం మండల కేంద్రంలోని పాతూరు వీధికి చెందిన కందుకూరి పెద్ద చెన్నకేశవ(50) శుక్రవారం బ్రహ్మం సాగర్ లోకి చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వారి బంధువులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యాధికారి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలియజేశారు.మృతుడికి భార్య ముగ్గురు ఆడపిల్లలు, వున్నారు. భార్య కూడా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది, కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎఫ్ డీ ఓ లు బాలరాజు, కిరణ్ కుమార్ అధికారులు ఆసుపత్రి కు వచ్చి పెద్ద కేశవులు మృతదేహాన్ని చూసి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్ లు మృతుని కుటుంబానికి వచ్చే విధంగా చేస్తామని అని అన్నారు.

# అహోబిలం గ్రామంలో

**శక్తి టీమ్ గురించి అవగాహన కల్పించిన ఆళ్లగడ్డ**

**రూరల్ ఎస్సై వర ప్రసాద్ సార్**

**ఆళ్లగడ్డ మండలం ఎంపిడిఓ నూర్జహాన్ మేడంలి .**




**ఆళ్లగడ్డ (అహోబిలం) ప్రజాజ్యోతి:జూన్=12** సోషల్ మీడియా ప్రభావం వల్ల మహిళలను ఎలా ట్రాప్ చేస్తున్నారు. కౌమార దశలో ఇంట్లో ఆడపిల్లలను ఎలా చూసుకోవాలి, బాల్య వివాహాలపై అవగాహన,చిన్నపిల్లల పైన మొబైల్ ప్రభావం వల్ల జరిగే దుష్ప్రభావాలు, ఫోక్సో యాక్ట్ గురించి గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-- ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



**ఆళ్లగడ్డ:జూన్=12 ప్రజాజ్యోతి** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే గారికి అందజేశారు. ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గారు ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యలను ఓర్పుగా విన్నారు. ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని, నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ...ప్రజల సంక్షేమం, అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు...

# జన సునామీ తలపించిన కోసిగి

**:-చంద్రబాబు అబద్దపు మాటలు ఇక చెల్లవు**

**:-దగ పడ్డ యువత మరియు మహిళా లోకం**

**:-డిఎస్సీలో అక్రమ నియామకాల్లో ప్రధాన పాత్ర చిన్నబాబుదే**

**:-దాదాపు 7వేల మందితో నిరసన ర్యాలీ**

**:-ప్రజల ఆశీస్సులు ఉన్నంత కాలం ఎమ్మెల్యేగా గెలుస్తూనే ఉంటా**

**:-వెన్నుపోటుకు రెండేళ్లు అనే నియోజకవర్గస్థాయి నిరసన కార్యక్రమం**

**:-కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**



**కౌతాళం,జూన్ 12 ప్రజా జ్యోతి** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వపు రెండే ళ్ల పాలనలో సూపర్ సిక్స్ మరియు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రజ లను వెన్నుపోటు పొడిచి,నట్టేట ముంచా రని ఎమ్మె ల్యే వై బాలనాగిరెడ్డి మండిపడ్డారు. వైఎ స్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి హాజరైనారు.దాదాపు 7వేల మందితో నిరసన ర్యాలీ చేపట్టడంతో కోసిగి జన సునామీని తలపించింది.అనంతరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మృతి దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన అడివప్ప గౌడ్....

**:-అంత్యక్రియలకు 5,000 రూపాయలు**

**ఆర్థిక సహాయం చేసిన అడివప్ప గౌడ్.....**



**కౌతాళం, జూన్ 13 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో వడ్డే మూకమ్మ వృద్ధురాలు మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ పార్థ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియలకు 5,000 రూపా యలు అడివప్ప గౌడ్ ఆర్థిక సహాయం చేశారు. అడివప్ప గౌడ్ వెంట తెలుగు తమ్ముళ్లు, గ్రామస్తులు ఉన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలను యదావిధిగా కొనసాగించాలి






**-పాఠశాల గేటుకు తాళం వేసి నిరసన-**

**బుట్టాయగూడెం జూన్12(ప్రజాజ్యోతి):** పాత పద్ధతిలోనే గిరిజన ఆశ్రమ పాఠశాలలను కొనసాగించాలని విద్యార్థి ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. మండలంలోని పులి రామన్నగూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలను కుదించడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం పాఠశాల గేటుకు తాళాలు వేసి గేటు ముందు గ్రామస్తులతో విద్యార్థి ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ భూషణం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.విద్యార్థులు సంఖ్య తక్కువగా ఉన్నారని రేషనైజేషన్ పేరుతో పదవ తరగతి వరకు ఉన్న ఏజెన్సీ గిరిజన ఆశ్రమ బాలుర,బాలికల పాఠశాలలను కుదించవేయడం దుర్మార్గపు చర్య అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వ విధానాలను అవలంబిస్తే ఊరుకోమని హెచ్చరించారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటివరకు ఏజెన్సీ గిరిజన ఆశ్రమ పాఠశాలలలో మూడు నుంచి 10వ తరగతి వరకు కొనసాగుతూ ఉండేవని అన్నారు. కానీ నేడు ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు ఇప్పటివరకు చదువుకున్న స్కూల్ విద్యార్థులను 8 9 10 తరగతులకు వేరొక చోట దూర ప్రాంతాలలో ఎటువంటి సౌకర్యాలు లేకుండా ఉన్న పాఠశాలలో చదువుకోవాలని, మూడు నుండి ఏడవ తరగతి వరకు ఒక పాఠశాలలో చదువుకోవాలని, ఐదు నుండి పదవ తరగతి వరకు ఒక పాఠశాలలో చదువుకోవాలని తీసుకున్న అసమర్ద నిర్ణయాల వలన గిరిజన విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే ఉద్యోగ అవకాశాలు కూడా కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పులి రామన్నగూడెం మాజీ ఎంపిటిసి ఉద్దండం యేసు బాబు మాట్లాడుతూ 1986 నుండి కొనసాగుతున్న పులిరా మన్నగూడెం బాలుర, రెడ్డికోపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను నేడు విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని 8 9 10 తరగతిలో స్థాయిని తగ్గిస్తూ కుదించి వేయడం ఐటిడిఏ అధికారుల దుర్మార్గపు చర్య అని విమర్శించారు. ఐటిడిఏ అధికారులు పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా డ్రాప్ అవుట్స్ తగ్గడాన్ని పట్టించుకోకుండా, విద్యార్థుల సంఖ్యను పెంచుకోకుండా నేడు పాఠశాలలో 8 9 10 తరగతిలో స్థాయిని తగ్గిస్తూ కొనసాగించడం సరైనది కాదని దుయ్యబట్టారు. మూడు నుండి ఏడవ తరగతి వరకు ఈ పాఠశాలలను కొనసాగించడం వలన కొండ రెడ్డి ,గిరిజన విద్యార్థులు 8 9 10 తరగతులను వేరొక చోట దూర ప్రాంతాలలో అభ్యసించాలంటే తీవ్రమైన ఇబ్బందులు పడతారని అన్నారు. ఈ రకమైనటువంటి మార్పులు చేర్పులు, గిరిజనులను విద్యకు దూరం చేస్తున్న విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పాత పద్ధతిలోనే యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్, పులిరామన్నగూడెం సర్పంచ్, మడి శ్రీరాములు, ఎంపీటీసీ మడకం వెంకటలక్ష్మి, పి వై ఎల్ నాయకులు లక్ష్మీనారాయణ, గిరిజన సంఘ నాయకులు పోలోజు నాగేశ్వరావు, జాతీయ మానవ హక్కుల నాయకులు పోట్టా మంగరాజు, వార్డు మెంబర్ మూలేం రామ తులసి, గ్రామస్తులు మూలేం రమేష్, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**-- వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు**




**గుంతకల్లు జూన్ 12 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా “చంద్రబాబు పొడిచిన వెన్నుపోటుకు రెండేళ్లు” పేరుతో గుంతకల్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి వేలాదిమంది ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అనంతరం ఎన్నికల సమ యంలో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలతో కూడిన మేనిఫెస్టోను వైసీపీ శ్రేణులు తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి కీలక పథకాలు ఇప్పటి కీ అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. గత రెండేళ్లుగా “రెడ్‌బుక్ రాజ్యాంగం” అమలు చేస్తూ అక్రమ కేసుల తో వైసీపీ నాయకులు, కార్యక ర్తలను వేధిస్తున్నారని ఆరోపిం చారు. ప్రజల సొమ్మును దోచుకోవడమే కాకుండా, ప్రతి పనిలో అవినీతికి పాల్పడుతు న్నారని విమర్శించారు. అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, తమ వైఫల్యాలను కప్పిపు చ్చుకునేందుకే కూటమి నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారని గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) ఎద్దేవా చేశారు. ప్రజలకు వెన్నుపోటు పొడిచినందుకు సంబరాలు చేసుకుంటున్నారా, లేక అసమర్థతను దాచిపెట్టేం దుకు సంబరాలు చేసుకుంటు న్నారా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రిటైనింగ్ వాల్స్, ఫ్లైఓవర్లు, రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన అందించా మని తెలిపారు. రాజధాని నిర్మాణం పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని, నగరాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపిం చారు. ప్రజలు అనేక సమస్య లతో ఇబ్బంది పడుతున్నా వారి వద్దకు వెళ్లి పరామర్శిం చిన కూటమి నాయకుడు ఒక్కరైనా లేరని విమర్శిం చారు. రాబోయే 2029 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబుతారని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలు, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భవాని, వైస్సార్సీపీ మున్సిపల్ వింగ్ జిల్లా అధ్యక్షులు సుంకప్ప, వైస్సార్సీపీ పట్టణ, మండల నాయకులు, వైస్సార్సీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు.

# చంద్ర బాబు వెన్నుపోటుకు రెండేళ్లు



**బనగానపల్లె :జూన్=12 ప్రజాజ్యోతి** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి పిలుపు మేరకు కదం తొక్కిన బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ శ్రేణులు, ప్రజలు..... చంద్ర బాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్య క్రమా నికి బనగానపల్లె పట్టణ వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి మం డల తహాశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహిం చిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిన చంద్రబాబు... చంద్ర బాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సెగ. అక్రమ కేసుల్లో ఇరికించిన ఏ ఒక్క అధికారిని,టీడీపీ నాయకులను విడిచిపెట్టే ప్రసక్తే ఉండదు.అటుంన్న రామిరెడ్డి. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయ కులు చల్లా విఘ్నేశ్వర రెడ్డి ,కాటసాని ప్రసాద్ రెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి సంజామల జడ్పీటీసీ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ,అత్తార్ జాహీద్ హుస్సేన్,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి ,అంబటి రవిరెడ్డి, బీవీ నాగార్జున రెడ్డి,అబ్దుల్ ఫైజ్ ,అబ్దుల్ ఖైర్,సన్నల జనార్ధన్ రెడ్డి ,చల్లా చరణ్ రెడ్డి, పేరం నందకిశోర్ రెడ్డి,గువ్వల రామకృష్ణారెడ్డి,భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, అమడాల భాస్కర్ రెడ్డి,అక్బర్ భాష ,గౌరు గారి నాగేశ్వర్ రెడ్డి,తోట బుచ్చిరెడ్డి, కునుకుంట్ల రామన్న,శ్రీనివాస నాయక్,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, వాయునంద గౌడ్ ,సుబ్బుతల్లం, చౌడయ్య, మొలక రాజారెడ్డి, కైప ప్రతాప్ రెడ్డి,సూర కిషోర్ కుమార్, నీలి శ్రీనివాసులు, చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి,గడ్డం అమీర్, చెరువుపల్లె పుల్లయ్య ,ధని కొండ నాగేశ్వర్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్ సూరి,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య,పోలూరు కృష్ణ,మీరెసెన్ అబ్బాస్,హైదర్, కటికవాని కుంట మోహన్ రెడ్డి,గౌండా సుబ్బయ్య,గౌండా మహబూబ్ బాషా,గౌండా వలి,మిట్టపల్లి రామకృష్ణారెడ్డి , జశ్వంత్ రెడ్డి ,కోటపాడు ఈశ్వర్ రెడ్డి, నందిపాడు గురివి రెడ్డి,లింగాల డివి శేషి రెడ్డి,ఎరువ శేషిరెడ్డి, చిన్నకొప్పెర్ల మోహన్ రెడ్డి,గుంజలపాడు సేనా రెడ్డి,గుల్లదుర్తి నాగార్జున రెడ్డి, జూనుం తల మధుసూదన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, కంపమల్ల వెంకటేశ్వర రెడ్డి,సాదక్ హుస్సేన్,సత్యం రెడ్డి,కృష్ణా రెడ్డి,ఖానిక్, చౌడయ్య, దారెడ్డి సుధాకర్ రెడ్డి,ఖాసీం, కొత్తపేట రమణ,సుబ్బారెడ్డి చెరు వుపల్లె ఉస్మాన్ గని,వైఎస్సార్సీపీ నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ గ్రావెల్ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు




**తాళ్లపూడి, జూన్ 12,** తాళ్ళపూడి మండల పరిసర గ్రామాలైన పోచవరం, రాగోలపల్లి, తుపాకులగూడెం గ్రామాలకు చెందిన కొండలను అక్రమంగా ఆక్రమించి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కొంత మంది వ్యక్తులు రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ మైనింగ్ వ్యాపారం చేస్తూ పర్యావరణానికి హాని తలపెడుతున్నారని పిజిఆర్ఎస్ లో కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగిందని తాళ్లపూడి మండల బిజెపి అధ్యక్షుడు ఇందుగుల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండలపై గల జామాయిల్, భారీ వృక్షాలను నిర్ధాక్షిణ్యంగా తొలగించి పర్యావరణానికి భంగం వాటిల్లేలా చేస్తున్నారని అన్నారు.కొండల నుండి వచ్చే గ్రావెల్ మట్టితో రోడ్డుకు ఇరువైపులా రోడ్డు చదునుకై అనుమతులు పొంది సదరు గ్రావెల్ ను అక్రమ లే అవుట్లకు మరియు పొలాలకు ఎర్రమట్టి అమ్మి సొమ్ము చేసుకుంటూ కొంతమంది దళారులు అక్రమ వ్యాపారం ముసుగులో కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని అన్నారు. అధికారులు కూడా సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా అక్రమ వ్యాపార సామ్రాజ్యానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారన్నారు. ఉన్నత అధికారులు పర్యావరణాన్ని కాపాడుచూ అక్రమ మైనింగ్ వ్యాపారం చేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని వలసినదిగా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ లో అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం జిల్లా మైనింగ్ అధికారి ఫణి భూషణ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గ్రావెల్ తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. దీనిపై విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు కలెక్టర్ కు ఫిర్యాదు అందించిన వారిలో సంకు దుర్గాప్రసాద్,తిరుమలశెట్టి కృష్ణ, మల్లిపూడి రాజేష్, కొండేపాటి శివకృష్ణ, తోట వెంకటరమణ, నున్న పోసియ్య, మద్దుకూరి అరుణ, ఇమ్మణి అనసూయమ్మ తదితరులు ఉన్నారు

# కౌతాళం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమం




**కౌతాళం, జూన్ 12 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలో డ్రైనేజీ పారిశుద్ధ్య సమస్యలు కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు దృష్టికి తీసుకువచ్చిన వెంటనే నేడు ఉదయం వెళ్లి 1వ వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యను పారిశుద్ధ కార్మికులకు తెలియజేసి స్వయంగా దగ్గరుండి డ్రైనేజీ సమస్యలను పరిష్కరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం డ్రైనేజీ సమస్య రాకుండా ఉంచుకోవడం ఇది కేవలం నాయకుల,అధికారుల మరియు పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని ఇది గ్రామ ప్రజల బాధ్యత అని తెలిపారు. ప్లాస్టిక్, గాజు మరియు చెత్త వంటి పదార్థాలను డ్రైనేజీ కాలువలో వేయడం వల్లనే ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని ఇలాంటి పదార్థాలను ఊరి చివరన డంప్ యార్డ్ లో వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజా నందు, తెలుగు యువత నాయకులు గొట్టయ్య,లింగేష్, రేవన్న మరియు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

# ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

**-మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు**



**బుట్టాయగూడెం జూన్12(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అప్రజాస్వామ్య,అనైతిక విధానాలతో పాలన సాగిస్తూ,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి రాష్ట్ర వనరుల దోపిడీకి పాల్పడుతోందని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విమర్శించారు.వైఎస్సార్సీపి అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో శుక్రవారం పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెట్రోలు, డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడిందని, వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఇటీవల నిర్వహించిన డిఎస్సి నియామకాల్లో పారదర్శకత లోపించిందని ఆరోపిస్తూ,డిఎస్సి పేరుతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆడుకున్నారని విమర్శించారు.దేశ చరిత్రలో ఇలాంటి స్కామ్ ఎప్పుడూ జరగలేదని, మోసానికి చొక్కా, ప్యాంటు వేస్తే అది చంద్రబాబు రూపమే అంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు.అదేవిధంగా స్థానిక ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో అనేక సమస్యలు నెలకొన్నాయని తెలిపారు.అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు వైఎస్సార్సీపీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలకు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు.ఈ భారీ నిరసన ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతీ ఒక్కరికీ మాజీ ఎమ్మెల్యే బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# మనబడి - మన పండుగ లో విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 12.** పోడూరు మండలం వేడంగి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) వేడంగి నందు పాఠశాల ప్రారంబం సందర్భంగా శుక్రవారం మనబడి – మన పండుగ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో అతిధిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి జి విజయ కుమార్ విద్యార్థులు, ఉపాధ్యాయులచే ప్రారంభ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్థానిక దాత టీడీపీ నాయకులు కొండేటి ప్రసాద్ అందచేసిన స్వీట్లు పంపిణీ చేశారు. దాత కొండేటి ప్రసాద్ కు ప్రధానోపాధ్యాయులు జి పెద్దిరాజు ఉపాధ్యాయులు విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండేళ్ల నిరసనగా బైక్ ర్యాలీ



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం లో మాజీ ఎమ్మెల్యే మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పొన్నాడ సతీష్ అధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్ళు నిరసన బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎయిమ్స్ కాలేజ్ నుండి ముమ్మిడివరం ప్రధాన రహదారి పై లాంప్ కాలేజ్ వరకు ర్యాలీ కొనసాగింది. జై జగన్ అంటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకుల నినాదాలతో ప్రధాన రహదారి మారుమ్రోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బూటకపు హామీలు నమ్మి ఓటేశారు..ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రతి వర్గాన్ని కూటమి ప్రభుత్వం మోసం చేసిందని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 143 హామీలను నెరవేర్చాలి లేకపోతే ప్రజల పక్షాన మా పోరాటం కొనసాగుతుందని ప్రజల అన్ని గమనిస్తున్నారు అన్నారు రాబోయే రోజుల్లో జగన్ ముఖ్యమంత్రి చేయటం ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్, సీఈసీ సభ్యులు పితాని బాలకృష్ణ, ఎస్సిసి సభ్యులు కాశి బాలముని కుమారి, వైసిపి రాష్ట్ర నాయకులు పెయ్యల చిట్టిబాబు, పెన్మచ్చ చిట్టిరాజు, వల్లభుని దొరబాబు, నడింపల్లి సూరిబాబు రాజు, కాశి రామకృష్ణ, నాలుగు మండలాల కోఆర్డినేటర్లు జగత బాబ్జి, పిన్నమరాజు వెంకటపతిరాజు (శ్రీనురాజు), నల్లా నరసింహమూర్తి, కాదా గోవింద్ కుమార్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కాదు వెన్నుపోటు ప్రభుత్వం



**డోన్ (ప్రజా జ్యోతి) న్యూస్ జూన్ 12** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో పార్టీ,జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ వెన్నుపోటుకు రెండేన్లు కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలుఅమలు చేయడంలో కూటమి ప్రభుత్వంఘోరంగా విఫలమైందని అన్నారు. తల్లికి వందనం ,ఉచిత గ్యాస్ 50 ఏళ్లకే వృద్ధాప్య పింఛన్ మంజూరు చేస్తామని బూటకపు మాటలు చెప్పి అధికారం లోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. ప్రశ్నిస్తానని పార్టీని నిర్మించి చంద్రబాబుకు దాసోహం చేసిన పవన్ కళ్యాణ్ కూడా హామీలకు తిలో దకాలు ఇచ్చారని తెలిపారు. అంతేకాకుండా రైతులకు నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన ప్రతి మాట తప్పారు మాట నిలబెట్టుకోలేకపోయారు కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో ఫెయిల్యూర్ అయింది అని ప్రజలు భావిస్తున్నారు, ఈ ప్రభుత్వం ఇలాగే అందరికీ మోసం చేస్తూ పోతే రాబోయే రోజుల్లో అతి తొందరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు, డోన్ నియోజకవర్గంలోమా ప్రభుత్వంలో బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాజీ ఆర్థిక మంత్రి చేసిన అభివృద్ధి పనులు తప్ప ఎక్కడ కొత్తగా ఏ అభివృద్ధి కనిపించడం లేదు అన్నారు కార్యక్రమంలో మండల యూత్ లీడర్ బుగ్గన జయచంద్ర రెడ్డి, శోభనాగిరెడ్డి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమం నిర్వహించిన యస్.ఐ మల్లికార్జున రెడ్డి



**కోవెలకుంట్ల :జూన్=12 ప్రజాజ్యోతి** శుక్రవారం కోవెలకుంట్ల టౌన్ లో శ్రీరామనగర్ లో ప్రజలకు అవగాహన కార్యక్రమం అనేది కల్పించడం జరిగింది అందులో భాగంగా శ్రీరామ్ నగర్ లో కూలి పనిలకు టూవీలర్ లో వెళ్లే వారందరూ కూడా రోడ్డు సేఫ్టీ లో భాగంగా ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని ప్రతి ఒక్కరు లైసెన్సు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని మరియు ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు కూడా అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది ఈకార్యక్రమంలో పోలీస్ సిబంద్ది పాల్గోన్నారు

## చేపల వేటాడుతూ చెరువులో పడి మత్స్యకారుడు మృతి



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం గెద్దనపల్లికి చెందిన పాలెపు బైరవ స్వామి(45) గెద్దనపల్లి గ్రామంలో ఉన్న చెరువులో చేపలను వేటాడుతూ చెరువులో మునిగి చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ , వీఆర్వో పెద్దయ్య, గ్రామ పెద్దలు అక్కడకు చేరుకున్నారు. మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి భార్య కువైట్ దేశంలో ఉంటుంది. ఇద్దరు అమ్మాయిలు కాకినాడలో చదువుతున్నట్లు సమాచారం.

## యానం నుంచి అక్రమంగా తరలిస్తున్న బీర్ స్వాధీనం.

-- ఇద్దరు అరెస్ట్



**ఐ. పోలవరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని ఐ.పోలవరం మండలం ఎదురులంక ఎక్సైజ్ చెక్‌పోస్ట్ వద్ద అక్రమంగా బీర్ తరలిస్తున్న కారును ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (డీపీఈవో) ఆదేశాల మేరకు నిర్వహించిన తనిఖీల్లో యానం నుంచి అక్రమంగా తరలిస్తున్న 500 మిల్లీలీటర్ల సామర్థ్యం గల 54 టిన్ బీర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కృష్ణా జిల్లా గన్నవరం మండలం రామవరప్పాడు గ్రామానికి చెందిన దాకరపు లీలా శివరాం (31), బంటుమిల్లి మండలం ముంజులూరు గ్రామానికి చెందిన గాడే రాజేష్ కుమార్ (33) ఉన్నారు. స్వాధీనం చేసుకున్న బీర్లు, కారుతో పాటు నిందితులను ముమ్మిడివరం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎదురులంక చెక్‌పోస్ట్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. తదుపరి విచారణను ముమ్మిడివరం ఎక్సైజ్ పోలీసులు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఆనంద్‌రాజు, ధనరాజు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం నందు యోగ డే





**కౌతాళం జూన్ 12 ప్రజా జ్యోతి** శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామి వార్ల దేవస్థానం, ఉరు కుంద నందు యోగ డే జూన్ 21న రాష్ట్ర ప్రభుత్వము నిర్వహించ తలపెట్టిన కామన్ యోగ ప్రోటోకాల్ మన యోగా గురువులైన శ్రీ కె నరేష్,శ్రీ కె నరేంద్ర మరియు శ్రీమతి లక్ష్మి వార్ల ద్వారా యోగాసనాలు, ప్రాణాయామము, మరియు ధ్యానము మొదలైన కార్యక్రమములను దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కే.వాణి వారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో అర్చకులు మరియు సిబ్బంది భక్తులు పాల్గొనడమైనది.

## ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన

- జిల్లా అధికారి సురేంద్రనాథ్



**నందవరం జూన్ 12(ప్రజాజ్యోతి):** మండలంలో హాలర్వి గ్రామపంచాయతీ లో ఉపాధి హామీ పనులు తనిఖీ చేసిన జిల్లా అధికారి అంబుడ్స్ మెన్ సురేంద్రనాథ్, ఎంపీడీవో పుల్లయ్య. ఉపాధి హామీ వేతన ధరలకు కొలతలు ప్రకారం పని చేయాలని రోజు వేతనం 307 రూపాయలు తీసుకోవాలని వర్క్ దగ్గర టెంటు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఉపాధి పనిమిట్లు త్వరలోనే అందిస్తామని, జులై 1 నుండి వీబీ జి రామ్ జి అమల్లోకి వస్తుందని ప్రతి జాబ్ కార్డుకు 125 రోజులు పని కల్పిస్తామని, సకాలంలో ఉపాధి వేతనాలు పడేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాసులు, ఈసి,టీఏ,ఫ్ఏ, గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్రన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా కూటమి రెండేళ్ల సుపరిపాలన!..





**జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**
**జడ్పీ.టి.సి. వాళ్ళ రంగారెడ్డి!..**

**వి.ఆర్.పురం,జూన్12 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ కూటమి ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తయిందని, జనసేన పార్టీ అధ్యక్షులు,ములకాల సాయికృష్ణ, జడ్పీ.టి.సి. వాళ్ళ రంగారెడ్డి, స్పష్టంచేశారు.శుక్రవారం రేఖపల్లి లోని జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, స్వగృహంలో జనసేన వీర మహిళ బాగుల ప్రమీల రాణి,తెలుగుదేశం మహిళా నాయకురాలు ఆకోజ్ భాగ్యలక్ష్మి, పర్యవేక్షణలో కేక్ కట్ చేసి స్వీట్లుపం చుకున్నారు.ఈ సందర్భంగా,జనసేనపార్టీఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ, అభివృద్ధిని గాడిలోపెట్టి ఎట్టుబడులు, ఉద్యోగాల కల్పన జరుగుతోందని, సంక్షేమంలో దేశంలోఎవరూ చేయలేనివిధంగా ప్రజలకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తుందని పేర్కొన్నారు.సూపర్ సిక్స్ పథకాలతో పాటు పెన్షన్, తల్లికి వందనం,స్త్రీశక్తి,అన్నదాత సుఖీభవ,ఆటోడ్రైవర్లు, మత్స్యకారులకు సంక్షేమం ఈప్రభుత్వం అందిస్తుందని,20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తున్నాయని,డీఎస్సీ ద్వారా 16 వేల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.ప్రజలందరి ఆశీర్వాదంతో కూటమి మరింత బలమైనశక్తిగా ఎదుగుతుందని వారు ధీమా వ్యక్తంచేశారు. పోలవరం నిర్వాసితులకు నిధులు విడుదల చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆధ్వర్యంలో అమరావతి నిర్మాణం రూపుదిద్దుకొంటుందని,భవిష్యత్ తరాలకు మంచి ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. కుల,మత అనే భేదం లేకుండా అద్భుతమైన పాలన సాగుతోందని వివరించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు బీరక ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, సవలం రాజేంద్రప్రసాద్,పులి సాహెబ్, సీనియ ర్ జనసేనపార్టీ నాయకులు బాగుల అంజన్ రావు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో వెన్నుపోటుకు రెండేళ్లు

- పార్టీ శ్రేణులతో భారీ నిరసన కార్యక్రమం - కదం తొక్కిన వైఎస్సార్సీపీ కార్యకర్తలు , నాయకులు , ప్రజలు
- వెన్నుపోటుకు సరైన అర్థం చూపిస్తున్న చంద్రబాబు - అరకొరగా మారిన అమ్మవడి పథకం
- నిర్వీర్యం అవుతున్న రైతు భరోసా కేంద్రాలు - కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం శూన్యం
- నియోజకవర్గ సమన్వయ కర్త సాడి శ్యామ్ ప్రసాద్ రెడ్డి - ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం - మహిళలకు ఆడబిడ్డ నిధి ఎక్కడ - నిరుద్యోగ భృతి ఊసే లేదు
- యువతను నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వం - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ - రెడ్ బుక్ రాజ్యాంగంతో కక్ష సాధింపులు - సూపర్ షాక్ గా మారిన సూపర్ సిక్స్ హామీలు - మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ద్వారా విద్య ,వైద్య రంగాలు వ్యాపారంగా మారుస్తున్న కూటమి - రాష్ట్రంలో కొనసాగుతున్న దోచుకో దాచుకో పంచుకో విధానం - వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) దుంపల రామారావు







**ఇచ్ఛాపురం , ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు"కార్యక్రమాన్ని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ , వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) , ఇచ్ఛాపురం పరిశీలకులు ,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి శ్రేణులు కదం తొక్కారు .ఈ సందర్భంగా రాజు గారి కోట నుండి వైఎస్సార్ జంక్షన్ వరకు పాదయాత్రగా వెళ్ళి ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారన్నారు. రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసి, రైతులకు ఎరువులు, విత్తనాలు, పంట బీమా వంటి సౌకర్యాలు అందకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే బెందాళం అశోక్ పనితీరు పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బారువ ఆసుపత్రి నిర్మాణ పనులను వైసీపీ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసి అప్పగించిందని, మిగిలిన 20 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోవడం ఎమ్మెల్యే అసమర్థతకు నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా పిరియా విజయ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్తరించిందన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేశారని మండిపడ్డారు.రాష్ట్రంలో 66 లక్షల మంది పెన్షన్ లబ్ధిదారులు ఉండగా కేవలం 60 లక్షల మందికే పెన్షన్లు అందిస్తున్నారని, ప్రతి నియోజకవర్గంలో 12 నుంచి 13 వేల మంది వరకు లబ్ధిదారులను తొలగించారని విమర్శించారు. 'అమ్మఒడి' పథకాన్ని తొలి ఏడాదిలోనే అరకొరగా అమలు చేశారని, ఈ ఏడాది ఆ పథకం జాడ కూడా కనిపించడం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుంపల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం రాజ్యమేలుతుందన్నారు. కక్ష సాధింపులు తప్ప చేసిన అభివృద్ధి ఏం లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తామని చెప్పి డీఎస్సీ నియామకాల విషయంలో అవకతలకు పాల్పడి లక్షలాది మంది అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేశారన్నారు. ఎన్నికల ముందు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని ,ప్రతీ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా రైతులకు తీవ్ర అన్యాయమం చేశారని మండిపడ్డారు. వాలంటీర్లకు రూ. 10 వేలు ఇస్తామని చెప్పి వెన్నుపోటు పొడిచారన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు సూపర్ షాక్ గా మారాయన్నారు. మెడికల్ కాలేజీ ల ప్రైవేట్ ద్వారా విద్య , వైద్య రంగాలను వ్యాపారంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రంలో దోచుకో దాచుకో పంచుకో అనే విధానం కొనసాగుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని, దీనిని బట్టి ప్రజల్లో ప్రభుత్వంపై ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవాలని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజలే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వైసీపీ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు , నర్తు నరేంద్ర యాదవ్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉలాల భారతి , దివ్య ,ఎంపీపీలు ,జెడ్పీటీసీలు , ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు ,నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను కలిసిన కౌతాళం టీడీపీ నాయకులు



**కౌతాళం, జూన్ 12 ప్రజా జ్యోతి** కౌతాళం మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రజనీకాంత్ రెడ్డిని ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు చెన్న బసప్ప, శివ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో టీడీపీ నేతలు తహసిల్దార్ కి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో సత్కరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని ప్రజా సమస్యలు, రెవెన్యూ సం బంధిత అంశాలు,భూ వివా దాల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై చర్చిం చారు.ప్రజలకు పారదర్శకంగా, వేగంగా సేవ లు అందించాలని నేతలు కోరా రు.ప్రజా ప్రతినిధులు, అధి కారుల మధ్య సమన్వ యంతో పనిచేస్తేనే మండల అభివృద్ధి సాధ్యమ వుతుం దని చెన్న బసప్ప అన్నారు. తహసి ల్దార్ రజనీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కా రానికి తన వంతు కృషి చేస్తానని, కార్యాలయంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌతాళం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, కొట్రేష్ గౌడ్,రమేష్ గౌడ్,కురుగోడప్ప, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంనిర్మాణంకోసం జీవోలు ఏలా ఐతే మార్చారో నిర్వాసితులకోసం జీవోలు మార్చాలి!..






**అనుకున్న సమయానికి వ్యవసాయపనులు చేయలేక పోతున్నాం!..**

**తీవ్రమైనఇబ్బందులు పడతున్నాం!.. తీవ్రంగానష్టపోతున్నాం!..**

**వరద సమీక్షలో నాయకులు!..**

**వి.ఆర్.పురం జూన్12 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** పోలవరంప్రాజెక్టు కోసం జీవోలు ఏలా ఐతే మార్చి నిర్మాణం చేశారో నిర్వాసితుల కోసం కూడా జీవోలు మార్చి ఆధుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఎం.పి.పి,కారం లక్ష్మీ, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, సూచించారు.శుక్రవారం తహసీల్దార్ సరస్వతీ,ఇంచార్జీ ఎం.డి.ఓ,జగన్నాధ రావు, పర్యవేక్షణలో వరద సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్, సరస్వతీ, మాట్లా డుతూ అధికారులు మీకోసం పనిచేస్తున్నారని,వరదలు సమిష్టికృషితో కలిసి సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కలిసిరావాలని కోరారు. సీనియర్ నాయకులు బొర్రా నరసింహా రావు, మాట్లాడుతూ, అన్నివిధాలుగా ప్రభుత్వం నిర్వాసితులను ఆదుకో వాలని,విజ్ఞప్తి చేశారు. జూలై,ఆగస్టు,మాసాల్లో చేయాల్సిన వ్యవసాయం నవంబర్,డిసెంబర్,నెలల్లో వ్యవసా యంచేస్తే నష్టంరాక లాభాలు వస్తాయా,ఏంటీ అంటూ ఆవేదన వ్యక్తంచే శారు. వీటిని దృష్టిలో పెట్టుకొని వరదలు సమయంలో నిర్వాసితులను ఆదుకోవాలని సూచించారు.పోలవరం బ్యాక్ వాటర్ వరరా మచంద్రాపురం, మండలంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని అధికారులు ఆదిశగా పనిచేయాలని సూచించారు.శ్రీరామగి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,మాట్లాడుతూ నిర్వాసితులను,నిండాముంచి కుంటి సాకులు వెతుకుతున్నారని,"తులిసిపాక"నుండి పెద్దమట్ట పల్లి,కి రోడ్డు నిర్మాణంచేసి,విద్యుత్ సౌకర్యం, కల్పించాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా త్రాగునీరు, వైద్యం,ఏర్పాటు చేసి ఆదుకో వాలని అధికారులకు వివరించారు.విద్యుత్ లైన్ ఏర్పాటు చింతూరు,మీదుగా ఏర్పాటుచేస్తే వరదబాధితులకు వరదల్లో కూడా విద్యుత్ ఉంటుందని తెలిపారు.రోడ్లు వేయమం టే జీవోలు చెప్పుతున్నారని పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి జీవోలు అడ్డురాలేదాని ఆయన ప్రశ్నించారు. గ్రావెల్ గ్రానైట్, అడ్డురాని జీవోలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు రోడ్డువేస్తే వస్తుందాని ప్రశ్నిం చారు.మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామా రావు, మాట్లా డుతూ,వరదల సమయంలో ఉపయోగిం చుకున్న మినీబోట్స్ కు,పెద్దబోట్స్ కు రావాల్సిన బకాయిలు ఇవ్వాలని, అధికా రులను కోరారు.జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ,మాట్లాడుతూ వరదల్లో పనిచేసిన సిబ్బం దికి రావాల్సిన కూలిడబ్బులు చెల్లించాలని కోరారు.ఎం.పి.పి కారం లక్ష్మీ,జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడుతూ నిత్యవసర సరుకులు, ఫ్లడ్ బియ్యం,వరదబాధితులకోసం బోట్లు,ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ సారి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. సమస్యలు పరిష్కరంచేయడంలో విఫలం చెందుతు న్నామని ఆవేదన వ్యక్తంచేశారు. వైద్య శాలల్లో మందులు, ఏర్పాటు చేయాలని తెలిపారు.పోలవరం బ్యాక్ వాటర్, కారణంగా కొక్కోసారి విపరీతంగా వరదలు వచ్చే అవకాశం ఉందని,కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు హెచ్చరి కలు జారిచేయాలని వివరించారు. శబరి, గోదావరి, పోలవరం బ్యాక్ వాటర్,పరిస్థితులు వాట్సహాఫ్ ద్వారా తెలియజేయాలని వివరించారు.మలేరియా,డెంగ్యూ, రాకుండా ముందుగానే నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందుగానే శురక్షితమైన ప్రాంతాల్లో ఉంచాలని వారికి కావాల్సిన పౌష్టికాహారం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈవరద సమీక్షా సమావేశంలో వెట్నరీ,ఆర్ డబ్ల్యూఎస్,పంచాయతీ సెక్రటరీలు, ఐ.సి.డి.ఎస్, రెవిన్యూ, శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు,వరదబాధితులు తదితరులు హాజరయ్యారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్ డ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహణ- జిల్లా పార్లమెంట్లు ఉపాధ్యక్షులు భాస్కర్ చంద్రశేఖర్




**ఎమ్మిగనూరు జూన్ 12(ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్ట ణంలోని కుర్ణి కళ్యాణ మండపంలో జిల్లా పార్లమెం ట్ ఉపాధ్యక్షులు భాస్కర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సవ్ రివషన్ వర్కుషాప్ ట్రైనింగ్ ప్రోగ్రాంనిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో అన్ని క్లస్టర్లు, యూనిట్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ/వార్డు కమిటీలు, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులకు బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర, బాధ్యతలు మరియు స్ఐర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణ కార్యక్రమంలో ఇంటింటి ఓటరు ధృవీకరణ వెరిఫికేషన్), ఓటర్ల కుటుంబ వృక్షం ఆధారంగా మ్యాపింగ్, ఎన్యూమరేషన్ ఫారమ్ నింపే విధానం, ఓటరు వివరాల పరిశీల న,స్ ర్ ఐ అప్లోడింగ్ మరియు మైటీడీపి అప్ ద్వారా వెరిఫికేషన్ ప్రక్రియలపై సవివరంగా శిక్షణ అందించారు.అనంతరం కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ క్లస్టర్లు, యూనిట్లు మరియు బూత్ కన్వీనర్లకు బ్లా రోల్స్ ఉ రెస్పాన్సిబిలిటీస్ మరియు స్ఐర్ ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శక పుస్తకాలను పంపిణీ చేశారు.ఓటరు జాబితాల్లో పారదర్శకత, ఖచ్చితత్వం మరియు ప్రతి అర్హుడైన ఓటరు నమోదు లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కే మల్లయ్య, మండల అధ్యక్షులు వెంకటేష్, పట్టణ అధ్యక్షులు మాచని మహేష్, నందవరం మండల అధ్యక్షులు కాశీం వలి, ట్రైనర్ వినయ్, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ/వార్డు కమిటీలు, మండల మరియు పట్టణ కమిటీలు, జిల్లా కమిటీ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



**వార్డుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కమిషనర్ హాసిని**

**బాపట్ల జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని బాపట్ల మునిసిపల్ కమిషనర్ ఎం. హాసిని అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా వీధుల పరిశుభ్రత, చెత్త సేకరణ ప్రక్రియ, రోడ్ల పరిసరాల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. చెత్త నిల్వలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్య కార్మికుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని శానిటరీ విభాగ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు.తదనంతరం 23వ వార్డులోని వివేకానంద కాలనీలో ఉన్న మునిసిపల్ పార్కును సందర్శించిన కమిషనర్, పార్కు నిర్వహణపై ఆరా తీశారు. పచ్చదనం పెంపు, మొక్కల సంరక్షణ, పార్కుకు వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పార్కు అభివృద్ధి పనులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.పట్టణ అభివృద్ధిలో పారిశుధ్యం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న కమిషనర్ హాసిని, ప్రజారోగ్య పరిరక్షణలో పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమన్నారు. ఇందుకోసం అన్ని విభాగాల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు - కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైసీపీ నిరసన

**బాపట్లలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కోన రఘుపతి**

**బాపట్ల జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమంలో భాగంగా బాపట్లలో శు క్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో కూటమి నాయకులు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, అయితే రెండేళ్లు పూర్తవుతున్నా వాటి అమలులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. సంక్షేమ పథకా ల అమలు, అభివృద్ధి కార్య క్రమాలు, ఉద్యోగ అవకా శాల కల్పన, రైతులు, మహి ళలు, యువతకు ఇచ్చిన హామీ ల విషయంలో ప్రభుత్వం విఫల మైందని ఆరోపించారు ప్రజల ఆశలు, ఆకాంక్షలకు విరుద్ధం గా ప్రభుత్వం వ్యవహరి స్తోం దని, ఎన్నికల సమయంలో చెప్పిన మాటలను నిలబొట్టుకోలేక ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందని ఆయన పేర్కొ న్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు



**రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించిన కలెక్టర్**

**బాపట్ల జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, ఉద్యోగులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి రూ.3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ శుక్రవారం ప్రారంభించారు.కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిత్యం వందలాది మంది వచ్చే కలెక్టరేట్‌లో సురక్షిత తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డీఆర్వో జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి నిదర్శనం, అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా మా మంచి ఉమ్మడి ప్రభుత్వం.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



**నంద్యాల:జూన్=12ప్రజాజ్యోతి** నమ్మకానికి నిదర్శనం, అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ల నాయకత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో ఈ రెండు సంవత్సరాలు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన పాలన అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తిరుపతిలో నిర్వహించిన 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని, అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేస్తూ, ఇచ్చిన హామీల ను అమలు చేస్తూ మా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, ప్రజల విశ్వాసమే మా బలం, ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర ప్రగతికి కట్టుబడి పనిచేస్తామని, నమ్మకానికి నిదర్శనం. అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా, ఇదే మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# హోం గార్డు కుటుంబానికి అండగా జిల్లా పోలీస్ శాఖ

**రూ.2.18 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన ఎస్పీ వకుల్ జిందాల్**



**గుంటూరు జూన్ 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** విధి నిర్వహణలో అనారోగ్యానికి గురై మరణిం చిన హోం గార్డు కుటుంబానికి గుంటూరు జిల్లా పోలీస్ శాఖ ఆర్థిక చేయూతను అందిం చింది. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వర్గీయ ఎస్. శ్రీనివాస వర ప్రసాద్ కుటుంబ సభ్యులకు రూ.2,18,680 విలువైన చెక్కును అందజేశారు. మృతుడి సతీమణి సాలి ధనలక్ష్మికి ఈ చెక్కును అందిస్తూ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బందితో పాటు హోం గార్డులు కూడా నిత్యం అంకితభావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణ సమయంలో అనారోగ్యానికి గురై శ్రీనివాస వర ప్రసాద్ మృతి చెందడం బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.గుంటూరు జిల్లాలో పనిచేస్తున్న హోం గార్డులు తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందించగా, ఆ మొత్తంగా సమకూరిన రూ.2,18,680ను కుటుంబానికి అందజేయడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోం గార్డ్స్ ఆర్ఐ సురేష్, పోలీసు అధికారులు, హోం గార్డ్స్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన నవజీవన్ ట్రస్ట్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ : యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం నవజీవన్ ట్రస్ట్ నందు నవజీవన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ ఆచార్య సౌజన్యంతో నవజీవన్ ట్రస్ట్ ప్రాంగణం నందు పాతపట్నం లో ఉన్న పేద ప్రజలకు 40 మంది కి బియ్యము.మరియు.వంట సామానులు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగినది. నవజీవన్ హాస్టల్ వార్డెన్ తో పాటు. జనసేన నాయకులు రేగే టి. షణ్ముఖరావు చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు. నవీన్. మనోజ్. అవినాష్. ఎడ్ల గోవిందరావు. తిరుమల రావు. మరియు పలువు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

# ఆపదలో కార్యకర్తకు అండగా మాడా సుబ్రహ్మణ్యం



**బాపట్ల జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రమాదంలో తీవ్రంగా గాయపడి శస్త్రచికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పార్టీ కార్యకర్తకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాడా సుబ్రహ్మణ్యం సహాయం అందించారు. కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామానికి చెందిన కావూరి ఏడుకొండలు రెడ్డి ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో కాలికి తీవ్ర గాయాలపాలయ్యారు. ఏసీఎల్ దెబ్బతినడంతో శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. వ్యవసాయ కుటుం బానికి చెందిన ఏడుకొండలు రెడ్డి చికిత్స ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉన్న విష యం తెలుసుకున్న మాడా సుబ్రహ్మణ్యం, ఆయనకు వైద్య సహాయం అందించేందుకు ముందు కొచ్చారు. చీరాలలోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేసి, శస్త్రచికిత్స నిర్వహించేందుకు సహకరిం చారు. వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతమైందని, కొంత విశ్రాంతి అనంతరం సాధారణ జీవితానికి తిరిగి వచ్చే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.చికిత్స పొందుతున్న ఏడుకొండలు రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీడియో కాల్ ద్వారా పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సహాయం అందించిన మాడా సుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాడా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, కార్యకర్తలకు ఆపద సమయంలో అండగా నిలవడం ప్రతి నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. పూర్తి ఆరోగ్యంతో తిరిగి కోలుకునే వరకు ఏడుకొండలు రెడ్డి కుటుంబానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.కార్యకర్త పట్ల మాడా సుబ్రహ్మణ్యం చూపిన ఈ మానవీయ స్పందన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# బిఎల్ఓ లకు కిట్లు పంపిణి



**దువ్వూరు, జూన్ 12 (ప్రజా జ్యోతి)** సర్ కార్యక్రమం లో భాగంగా బిఎల్ఓ లకు శుక్రవారం తహ సీల్దార్ సంజీవ రెడ్డి కిట్లను అంద జేశా రు.ఈ సందర్భం గా తహసీల్దార్ మాట్లా డు తూ జూన్ 15 నుండి జూలై 14 వరకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ లో భాగంగా బిఎల్ఓ లు ఇంటింటికీ సందర్శించదానికి అవసరమగు కిట్లను అందజేసారు. ఈ కిట్లలో స్టేషనరీ సామాగ్రి తో పాటు గొడుగు,వాటర్ బాటిల్ కూడా ఒక బాగ్ లో పెట్టి అందజేశారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలి..

**-- కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (జూన్ 12)** "ఒక నెల -- ఒక గ్రామం -- నాలుగు సందర్శనలు" కార్యక్రమం ద్వారా అందిన ప్రజా సమస్యల అర్జీలపై అధికారులు తక్షణమే స్పందించి, త్వరితగతిన పరిష్కారం చూపాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ప్రత్తిపాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్డీవో పి.కృష్ణ మూర్తి, ప్రత్యేక అధికారి ఏ.శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుండి కలెక్టర్ నేరుగా వినతులను స్వీకరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరణాల కోట శ్రీను ప్రత్తిపాడులో గత వైసిపి ప్రభుత్వం లో ఇళ్ల స్థలాల కేటాయించి పట్టాలిచ్చి ఇళ్ల స్థలాలు చూపించకుండా లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ రికార్డులు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి సమస్యలపై మొత్తం 112 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలోనే సమస్యలు పరిష్కారమవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ వారం అందిన అర్జీలన్నింటినీ పారదర్శకంగా పరిశీలించి, వచ్చే శుక్రవారం నాటికి అర్జీదారులు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్య ప్రభ, ఎంపీడీవో కుమార్ బాబు, నియోజకవర్గ పరిధిలోని మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన జూనియర్ హెచ్‌పీఎల్







**విజేతగా 'ముసద్దిక్-11....'!**

**హోళగుంద, జూన్ 12, ప్రజా జ్యోతి న్యూస్ -** హోళగుంద మండల కేంద్రంలోని స్థానిక చిన్న చెరువు మైదానంలో నిర్వహించిన 'జూనియర్ హోళగుంద ప్రీమియర్ లీగ్ ' క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం అట్టహాసంగా ముగిసింది. క్రికెట్ అభిమానులను ఎంతగానో అలరించిన ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో ముసద్దిక్-11 జట్టు ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.

**ఉత్కంఠభరితంగా ఫైనల్ మ్యాచ్..**

శుక్రవారం జరిగిన ఫైనల్ పోరులో ముసద్దిక్-11, ఇలియాస్-11 జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న ముసద్దిక్-11 జట్టు నిర్ణీత ఓవర్లలో 66 పరుగులు చేసింది. అనంతరం 67 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇలియాస్-11 జట్టు విజయం కోసం చివరి వరకు పోరాడినప్పటికీ, నిర్ణీత ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. కేవలం 2 పరుగుల స్వల్ప తేడాతో ఇలియాస్-11 జట్టు ఓటమి పాలుకావడంతో, ముసద్దిక్-11 జట్టు విజేతగా నిలిచింది .

**బహుమతుల ప్రదానం**

విజేతగా నిలిచిన ముసద్దిక్-11 జట్టుకు టిడిపి 35వ బూత్ ఇంచార్జ్ సయ్యద్ తాహెర్ చేతుల మీదుగా విజేత కప్‌తో పాటు రూ. 3,000 నగదు బహుమతిని అందజేశారు. అలాగే రన్నరప్‌గా (రెండో స్థానం) నిలిచిన ఇలియాస్-11 జట్టుకు రన్నరప్ కప్‌తో పాటు రూ. 2,000 నగదు బహుమతిని అందజేశారు.

**వ్యక్తిగత ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లు**

ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన చేసిన క్రీడాకారులకు ప్రత్యేక షీల్డ్‌లను అందజేశారు. ఉత్తమ బ్యాటర్: ఇలియాస్ (ఇలియాస్-11) ఉత్తమ బౌలర్: ఫైసల్ ఈ ముగింపు వేడుకల్లో స్థానిక యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. స్థానిక యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ఇలియాస్, మహమ్మద్, ఉస్మాన్, హమీద్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరంఖైదీల కేంద్రకారాగారాన్ని సందర్శించిన!..





**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు!..**

**వి.ఆర్.పురం,జూన్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు, శుక్రవారం,రాజమహేంద్రవరం, ప్రత్యేక మహిళా కేంద్ర కారాగారాన్ని సందర్శించి అక్కడ అమలవుతున్న సంక్షేమ, పునరావాస కార్యక్రమాలను పరిశీలించారు. ఈసందర్భంగా కారాగారంలోని ఆహారనాణ్యత,పరిశుభ్రత, పౌష్టికాహార పంపిణీ విధానాలను సమీక్షించిన గాంధీబాబు, ఖైదీలకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉందని అభినందించారు.అలాగే ఖైదీల వ్యక్తిత్వ వికాసంకోసం నిర్వహిస్తున్న లైఫ్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. సెమీ ఓపెన్ జైలులో చేపడుతున్న హార్టికల్చర్,కూరగాయలసాగు కార్యక్రమాలను ఆయన ప్రత్యే కంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమాలు ఖైదీలలో స్వయం ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు ప్రకృతిపట్ల, అవగాహనను పెంచుతున్నాయని తెలిపారు. ఖైదీలకు పౌష్టికా హారాన్ని సమయానికి అందించడంలో కృషి చేస్తున్న పర్యవేక్షణ అధికారులు, సిబ్బందిని గాంధీబాబు అభినందించారు. కారా గారంలో అందిస్తున్న వివిధ ఉపాధి అవకాశాల శిక్షణలను మహిళా ఖైదీలు,సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో స్వయం ఉపాధి మార్గాలను ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ సందర్శనలో కారాగార పర్యవేక్షణ అధికారి చెట్టి వసంత, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి టి.శ్రీదేవి,బాలల సంక్షేమ అధికారి ప్రదీప్,మరియు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం

**- సంక్షేమం ,అభివృద్ధిని విస్మరించిన కూటమి**

**- కక్ష సాధింపులే తప్ప అభివృద్ధి శూన్యం**

**- ఆమదాలవలస లో వెన్నుపోటుకు రెండేళ్ళు కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్**







**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ అన్నారు. వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆమదాలవలస లో భారీ ఎత్తున నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస వైసిపి పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి బైక్ ర్యాలీ నిర్వహించగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పట్టు విడవకుండా కాలినడకన కాంద్రపేట వన్ వే జంక్షన్ చేరుకుని కూటమి ప్రభుత్వం పై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. దౌర్జన్యాలు , కక్ష సాధింపు రాజకీయాల తప్ప ప్రజా సంక్షేమాన్ని ,రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. చంద్రబాబు కు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు వైకాపా కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక లేనిపోని కుట్రలు చేస్తూ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో దారుణంగా విఫలమైందన్నారు . సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస జెడ్పీటీసీ బెండి గోవింద రావు , పొందూరు మండల జెడ్పీటీసీ లోలుగు కాంతారావు ,బొడ్డేపల్లి రమేష్ , కండాపు గోవిం ద , పొందూరు మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమ ణ మూర్తి, పట్టణ పార్టీ అధ్య క్షులు గాడు నాగరాజు , పప్పల రాధా కృష్ణ , గుడ్ల మోహన్ సోషల్ మీడియా అధ్యక్షులు ఇప్పిలి రామారావు ,అనకాపల్లి గోవింద్ ఆముదాలవలస మునిసిపాలిటీకి చెందిన వైసిపి శ్రేణులతోపాటు, నాలుగు మండ లాలకు చెంది న వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టాలున్నా పొలం ప్రభుత్వానిదే..!





**బుగ్గానపల్లె భూ వివాదంలో ఎమ్మార్వో ట్విస్ట్**

**బేతంచెర్ల : జూన్ 12 ,(ప్రజా జ్యోతి)** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం బుగ్గానపల్లె గ్రామంలో భూ వివాదం కొత్త మలుపు తిరిగింది. ఒకే భూమిపై ఇరువర్గాల వారికి హక్కులున్నాయని వాదిస్తుండగా, ఆ భూమి అసలు ప్రభుత్వానిదేనని ఎమ్మార్వో నాగమణి ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. 2010లో సర్వే నంబర్ 827లో రెండు ఎకరాలు భూమిపై చిట్టెమ్మ అనుబంధ పట్టా పొందారు. అనంతరం ఆమె భర్త సుంకన్న భూమిలో చీని చెట్లు నాటి సాగు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఇటీవల గూని నాగరాజు, గూని వీరాంజనేయులు తన అనుచరులైన ముద్దవరం కారం చిన్న ఆనంద్, కారం పెద్ద ఆనంద్ లతో వచ్చి చెట్లను పీకివేసి, తమపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని చిట్టెమ్మ వర్గం ఆరోపిస్తోంది. ఇదే సమయంలో 2024లో సర్వే నంబర్ 827/3లూ2జుపై గూని చిన్నమ్మ అనుబంధ పట్టా పొందడం వివాదానికి మరింత ఆజ్యం పోసింది. సర్వే నంబర్లు వేరుగా ఉన్నప్పటికీ, వివాదాస్పద పొలం మాత్రం ఒకటేనని ఇరువర్గాలు వాదిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ చిట్టెమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. భూమిపై తమకే హక్కు ఉందని, రెవెన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఈ వ్యవహారంపై స్పందించిన ఎమ్మార్వో నాగమణి సంచలన వ్యాఖ్యలు చేశారు. చిట్టెమ్మ అనుబంధ పట్టా రికార్డుల్లో ఉన్నప్పటికీ వారు ఫీల్డ్ లో లేకపోవడం వల్ల మరియు గూని చిన్నమ్మ పొందిన పట్టా పుస్తకంలో జాయింట్ కలెక్టర్ అధికారిక సంతకం లేకపోవడంతో ఈ రెండు అంశాల నేపథ్యంలో వివాదాస్పద భూమి ప్రస్తుతం ఎవరి పేరు మీదా చెల్లుబాటు అయ్యే హక్కు లేదని, అది ప్రభుత్వ భూమిగానే పరిగణించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎమ్మార్వో వ్యాఖ్యలతో భూ వివాదం కొత్త మలుపు తిరగగా, తుది నిర్ణయం కోసం ఇరువర్గాలు రెవెన్యూ శాఖ విచారణ వైపు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి





**హెూళగుంద మండలంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవ ర్యాలీ**

**హెూళగుంద,జూన్ 12, ప్రజా జ్యోతి న్యూస్ –** “పిల్లలు బడికి – పెద్దలు పనికి”, “పిల్లల కష్టం – దేశానికి నష్టం” అనే నినాదాలతో హెూళగుంద మండలంలోని పలు గ్రామాల్లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎం. వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీలు నిర్వహించారు.మండల పరిధిలోని వందవాగాలి, సులువాయి, లింగంపల్లి, నేరణికి, హెూళగుంద గ్రామాలలో ఈ ర్యాలీల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని, బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎం వి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ సేవా నాయక్ మాట్లాడుతూ, విద్యా హక్కు చట్టం ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సు ఉన్న బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా బడిలోనే ఉండాలని పిలుపునిచ్చారు. బాల్యాన్ని పనికి పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించడం సమాజ బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. బాలకార్మిక వ్యవస్థ లేని మండలంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.ఈ అవగాహన ర్యాలీలలో ఆయా గ్రామాల ఎస్ ఎం సి కమిటీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, హెడ్ మాస్టర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని వారు ఈ సందర్భంగా తీర్మానించారు.

# అధికమాసం కడ వారం సందర్భంగా 33 వత్తుల దీపాలతో హారతి.........






**చాగలమర్రి , జూన్ 12(ప్రజాజ్యోతి న్యూస్) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి సమరసత సేవా ఫౌండేషన్ మహిళల ఆధ్వర్యములో అధికమాసం కడ వారం సందర్భంగా వాసవి అమ్మవారికి 33 వత్తులతో దీప హారతులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల సంయోజిత మహిళా కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి , సహా కన్వీనర్ బచ్చు సునీత , తిమ్మంద్రు సుభాషిణి , కూరపాటి సునితాలక్ష్మి , సుంకు వెంకటలక్ష్మి , మిట్ట అనితా , కామిశెట్టి ప్రమీల , కూరపాటి ఇందిరాదేవి , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## పొందూరు లో మన బడి మన పండుగ కార్యక్రమం

**– ఉచితంగా పుస్తకాలు , స్టేషనరీ పంపిణీ**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు పండుగ వాతావరణం కల్పించేందుకు వినూత్న రీతిలో రాష్ట్ర ప్రభుత్వం మన బడి మన పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతినిధి అనకాపల్లి శ్రీనివాస రావు 6 వ తరగతి నుండి 10 వ తరగతి చదువు తున్న విద్యార్థులకు పుస్తకాలు , స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల్లో నూతన ఉత్సా హం మొదలైంది. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాస రావు ,దండా మురళీ , కాలేపు శ్రీనివాస రావు , ఎం.ఈ. ఓ లు వాగ్దేవి , పట్నాన రాజారావు,కూటమి నాయ కులు , ఉపాద్యాయులు , విద్యార్థులు .



## తిరుపతిలో రెండేళ్ల నమ్మకం , అభివృద్ధి సంక్షేమ సభ

**– కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు**
**– ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**
**– కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి తో పాటు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది**
**– ఎరుబోతు రమణారావు**



**తిరుపతి , ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తి చేసుకు న్న నేపథ్యంలో తిరుపతిలో రెండేళ్ల నమ్మకం , అభివృద్ధి సంక్షేమ సభ కార్యక్ర మంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండేళ్ల లో కూటమి ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ ,అభివృద్ధి కార్యక్ర మాలను చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయక త్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు ప్రతీ కుటుంబానికి చేరువై ప్రజల జీవితాల్లో సానుకూలమైన మార్పులను తీసుకువ చ్చాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి తో పాటు సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. విద్య ,వైద్య ,ఉపాధి ,మహిళా సాధికారిత వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచా యన్నారు. ప్రజా సంక్షేమ పాలనను అందిస్తూ భవిష్యత్ లో కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు**
**– గోకర్ణపల్లి గ్రామంలో సబ్సిడీ పై వరి విత్తనాలు పంపిణీ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు అన్నారు. పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రంలో సబ్సిడీ పై వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ,అందులో భాగంగానే సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలను నడుస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబర్తి నేటి వినియోగదారులు సంఘం అధ్యక్షులు గురుగుబెల్లి రామారావు, గ్రామ నాయకులు గురుగుబెల్లి డాలినాయుడు , పూజారి వల్లన్న , వి. ఏ. ఏ లావణ్య ,రైతులు పాల్గొన్నారు.

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్గా ఎం. కృష్ణ బాధ్యతలు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 12 (ప్రజాజ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘం నూతన కమిషనర్గా ఎం. కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. కొత్త కమిషనర్ రాకతో పట్టణ పరిపాల నలో వేగం, పారదర్శకత పెరుగు తుందని సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు. బాధ్య తలు చేపట్టిన అనం తరం కమిషనర్ ఎం. కృష్ణ మాట్లా డుతూ, “బద్వేల్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పాలన సాగిస్తానని తాగునీరు, పారిశు ద్ధ్యం, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలు వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంది స్తామని తెలిపారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు.. ప్రజా విశ్వాసానికి తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం






**ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ**

**ఎమ్మిగనూరు ప్రతినిధి, జూన్ 12 (ప్రజా జ్యోతి):** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి నిరసనగా "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు. "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు -- ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు", "ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన చంద్రబాబు డౌన్ డౌన్", "మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ", "నిత్యావసర ధరలు పెంచిన ప్రభుత్వం డౌన్ డౌన్", "ప్రశ్నిస్తానన్న పవన్ ఎక్కడ?", "ఇంటింటికి బాండ్లు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం సిగ్గుపడాలి", "ఇసుకాసురుడు చంద్రబాబు", "కళ్యాణలక్ష్మి -- షాదీ తోఫా ఎక్కడ?", "నిరుద్యోగ భృతి ఎక్కడ?", "ఇంటింటికో ఉద్యోగం ఏమైంది?", "ప్రతి మహిళకు రూ.15 వేల హామీ ఏమైంది?", "రైతులకు గిట్టుబాటు ధరలు ఎక్కడ?" అంటూ నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. అనంతరం జరిగిన సభలో ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో "బాబు షూరిటీ – – భవిష్యత్తుకు గ్యారెంటీ" పేరుతో ఇంటింటికీ బాండ్లు పంచి, సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రతి వర్గాన్నీ మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. నిత్యావసర వస్తువులు, విద్యుత్, ఇంధన ధరలను అమాంతం పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారని, ప్రతి కుటుంబంపై తీవ్ర ఆర్థిక భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎరువుల ధరలు పెంచి, కనీస గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. జూన్ నెల వచ్చినా ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసి పెట్టుబడి సాయం అందించాల్సిన ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, బూట్లు అందించలేని దుస్థితి నెలకొందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తిగా విఫలము అయ్యారు అని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఒక్క సంక్షేమ పథకం ఆపకుండా ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి సంక్షేమ పాలనకు నిదర్శనంగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, గంజాయి, మద్యం విచ్చలవిడిగా అందుబాటులోకి రావడంతో యువత తప్పుదోవ పడుతోందని, చట్టవ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కక్షసాధింపు రాజకీయాలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, నిరుద్యోగులను నిరాశలోకి నెట్టారని, అక్రమ ఇసుక దందా, అక్రమ మద్యం, బెల్టు షాపులు రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ అండదండలతో సాగుతున్నాయని ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల కుటుంబాలకు కూడా లబ్ధి చేకూరిందని పేర్కొంటూ, వారికి చిత్తశుద్ధి ఉంటే నిజం ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. గత వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలనకు, ప్రస్తుత కూటమి పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని, చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఎర్రకోట రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన ర్యాలీని విజయవంతం చేశారు.

# కొత్త పింఛన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు నమ్మొద్దు

**ఎంపీడీవో వరలక్ష్మి**

**యోగ దినోత్సవ రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి**

**హాలహర్వి జూన్ 12, ప్రజాజ్యోతి:-** హాలహర్వి మండలంలో కొత్త పింఛన్ల మంజూరుకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలు, ఊహాగానాలను ప్రజలు నమ్మవద్దని హాలహర్వి ఎంపీడీవో వరలక్ష్మి స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ. అధికారిక ఆదేశాలు రాలేదు ఈ నెల 12వ తేదీ నుంచే కొత్త పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోందని, అయితే దీనిపై ప్రభుత్వ రికార్డుల ప్రకారం తమకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు అందలేదని ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వం నుండి కొత్త పింఛన్ల మంజూరు జాబితా నిధులు వచ్చిన వెంటనే, మండలంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ఎలాంటి ఆలస్యం లేకుండా పింఛన్లను పంపిణీ చేయడానికి తమ సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. సామాన్య ప్రజలు ఇలాంటి ప్రచారాలను చూసి గందరగోళానికి గురికావద్దని కోరారు. ఎవరు కూడా సచివాలయం చుట్టూ తిరగవద్దు అని తెలిపారు.

**యోగా దినోత్సవ రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని**

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలోని సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ గ్రామాల్లో ఉన్న యూవత ,విద్యార్థులు ,అలాగే గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఆన్‌లైన్ ద్వారా యోగా పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపీడీవో వరలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ యోగా ప్రాధాన్యతను తెలుసుకుని, ఆరోగ్య కరమైన జీవన విధానం కోసం ఈ సర్టిఫికేషన్ ప్రక్రియలో



భాగస్వాములు కావాలని కోరారు.

# పోరాటం ఆగదు.. మోసాలను నిలదీస్తాం

తాడేపల్లి: "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం సక్సెస్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజల తరపున పోరాటం ఆగదు.. మోసాలను నిలదీస్తాం అంటూ ఆయన ట్వీట్ చేశారు. 2YearsForCBNBackStabbing హ్యాష్ ట్యాగ్‌తో ఎక్స్‌లో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు. రెండేళ్ల 'నారాసుర' పాలన-రాష్ట్రానికి, ప్రజలకు వెన్నుపోటు.. ర్యాలీలు ప్రజాగ్రహానికి అద్దం పట్టాయని ఆయన ట్వీట్? చేశారు. "రెండేళ్ల క్రితం చంద్రబాబు ప్రజల ముందుకు వచ్చి ఎన్నో హామీలు ఇచ్చారు. సూపర్ సిక్స్ అన్నారు.. సూపర్ సెవెన్ అన్నారు.. మొత్తం 143 హామీలు తన మేనిఫెస్టోలోను బాండ్ల రూపేనా, ప్రతి ఇంటికీ వెళ్లి ఈ బాండ్లు రాసి మరి ఇచ్చారు! కానీ ఈరోజు రాష్ట్ర ప్రజలు ఒకటే ప్రశ్న అడుగుతున్నారు... ఆ హామీలు ఏమయ్యాయి చంద్రబాబూ" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "రైతులను మోసం చేశారు, మహిళలను మోసం చేశారు, యువతను మోసం చేశారు, విద్యార్థిని మోసం చేశారు. చివరకు ప్రతి కుటుంబాన్ని మోసం చేశారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన పనులకు ఏమాత్రం పొంతనే లేదు. ప్రతి క్షణం మోసం, దగాయే, స్కాంల మయమే!' అని వైఎస్ జగన్ దుయ్యబట్టారు.

"ఈ రెండేళ్లలో రాష్ట్రం చూసింది అభివృద్ధి కాదు... పచ్చి అబద్ధాల ప్రచారం. సంక్షేమం కాదు... రాష్ట్ర ప్రజలు చూసింది మోసం! ప్రజాపాలన కాదు... రాజకీయ కక్షసాధింపులు, వివక్ష, అరాచకాలు, రెడ్‌బుక్ రాజ్యాంగంతో భయానక పాలన. వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయి. మహిళలకు, చిన్నారులకు రక్షణ అనేదే లేదు. పోలీసు సహా అన్ని వ్యవస్థలనూ భ్రష్టు పట్టించారు. శాంతిభద్రతలను దారుణంగా దెబ్బతీశారు. జంగిల్‌రాజ్‌లా రాష్ట్రాన్ని నడుపుతున్నారు.



సొంత ప్రజలపై కక్షగట్టిన నాయకుడ్ని ఏమంటాం?" అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

"అమరావతి నిర్మాణం పేరుతో అంతులేని అవినీతి. ఇసుక,మట్టి, లిక్కర్, క్వార్ట్జ్, లేటరైట్ అన్నీ మాఫియాలు నడుపుతున్నారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. మరోవైపు ప్రజలపై భారం మాత్రం రోజు రోజుకూ పెరుగుతోంది. కరెంటు ఛార్జీలు పెరిగాయి, పెట్రోల్, డీజిల్ వ్యాట్‌లు పెరిగాయి, బస్సు ఛార్జీలు పెరిగాయి, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, పన్నులు పెరిగాయి! కానీ ప్రజల ఆదాయం పెరగలేదు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులతో సతమతమవుతోంది. దీనివల్ల ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. పేదరికం బుసలు కొడుతోంది. ..విద్యా రంగం దెబ్బతింది. వైద్య రంగం దెబ్బతింది. వ్యవసాయం సంక్షోభంలో ఉంది. ఏ పంటకూ గిట్టుబాటు ధరలేదు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఆశలు చూపించారు. కానీ డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు, అవకతవకలు, స్కామ్‌లతో యువత భవిష్యత్తును దారుణంగా దెబ్బతీశారు. ఉద్యోగాలు ఇవ్వలేకపోయారు, ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయారు, సూపర్-6, సూపర్-7లో చెప్పిన హామీలు మోసాలుగా మార్చారు! ప్రచార కార్యక్రమాలకు మాత్రం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ..ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గాన్ని అడిగినా అసంతృప్తే కనిపిస్తోంది. ఏ కుటుంబాన్ని కలిసినా మోసపోయామనే బాధ వినిపిస్తోంది. ప్రతి ఇంట్లో చంద్రబాబు ప్రభుత్వ మోసాలు, వైఫల్యాల గురించే చర్చ జరుగుతోంది. అందుకే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీలు ప్రజల ఆవేదనకు, ఈ ప్రభుత్వం పట్ల వ్యతిరేకతకు అద్దంపట్టాయి. ప్రజల ఆగ్రహానికి ప్రతీకగా నిలిచాయి. ఈ పోరాటంలో ప్రజలకు తోడుగా పాల్గొన్న ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు, యువతకు, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు. ..చంద్రబాబుకి ఒక్కటే చెప్పాలనుకుంటున్నాను. అబద్ధాలతో కొంతకాలం ప్రజలను మోసం చేయవచ్చు. కానీ ఎప్పటికీ మోసం చేయలేరు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రతి హామీని గుర్తుంచుకున్నారు. ప్రతి మోసాన్ని లెక్కపెడుతున్నారు. ఈ 'నారాసుర పాలన'కు వ్యతిరేకింగా ప్రజల తరపున మా పోరాటం ఆగదు. మోసాలను నిలదీస్తాం. స్కామ్‌లను, మీ అన్యాయాలను ప్రశ్నిస్తాం! ప్రజల గొంతుకగా నిలబడతాం. అన్నివర్గాల అండతో, ప్రజాబలంతో, దేవుడి దయతో ఈ దుర్మార్గపు ప్రభుత్వం గద్దెదిగక తప్పదు" అంటూ వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## అన్నీ తాకట్టు పెట్టేవాళ్లకు మాట్లాడే అర్హత లేదు

-మొదటిపేజీ తరువాయి

సమీపంలోని దామినేడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్?కల్యాణ్?, మంత్రి లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి నేతలు పాల్గొన్నారు. అలాగే కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే**

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా, రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే, గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం.

2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారు" అని చంద్రబాబు విమర్శించారు.

**వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్**

ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు, రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి, శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతామన్నారు. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం, ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే ఉంటాయన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నామని తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. "పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, ఢిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లింది".

-చంద్రబాబు, సీఎం

## రాష్ట్రవ్యాప్తంగా మోగిన బడి గంట

-మొదటిపేజీ తరువాయి

వాయిస్తూ విద్యార్థులతో కలిసి టీచర్లు నృత్యం చేశారు.

**మంగళవాద్యాలతో పాఠశాలకు**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా, తొలిరోజు బడులకు పిల్లలు హుషారుగా హాజరయ్యారు. పాఠశాలల వద్ద ముగ్గులు వేసి తోరణాలు కట్టి మరీ విద్యార్థులకు స్వాగతం పలికారు. జిల్లాలో 1551 సర్కారు బడులు ఉండగా, సుమారు 40 శాతం మంది పిల్లలు తొలిరోజు బడులకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలు విద్యార్థులకు ఇచ్చేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు.

ఆత్రేయపురం మండలంలో ప్రధాన ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్ పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా 'మన బడి - మన పండుగ' కార్యక్రమాన్ని వినూత్న రీతిలో నిర్వహించారు. ఉదయమే చిన్నారుల ఇంటికి వెళ్లిన శ్యామ్ ప్రత్యేకంగా తయారు చేసిన 'మన బడి- మన పండుగ' కిరీటాన్ని వారికి ధరింపజేశారు. తర్వాత మంగళవాద్యాల మధ్య విద్యార్థులను పాఠశాలకు తీసుకొచ్చారు.

**మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు**

పార్వతీపురం మన్యం జిల్లాలో వేసవి సెలవుల తర్వాత విద్యార్థులు బడిబాట పట్టారు. మామిడి తోరణాలు కట్టి ఉత్సాహకరమైన వాతావరణంలో ఉపాధ్యాయులు బడిలోకి పిల్లలను ఆహ్వానించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు సందర్శించారు. పాఠశాలలో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులను అభినందించారు. వారికి చాక్లెట్లు అందించి ఉత్సాహపరిచారు. వేసవి సెలవుల ముగిసి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. సమగ్ర విద్య వికాస కేంద్రాలైన ప్రభుత్వ విద్యాలయాలు పిల్లలకు సాదర స్వాగతం పలుకుతున్నాయన్నారు.

**కొత్త విద్యా సంవత్సరంపై ఆశావహంగా**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 వేల ప్రభుత్వ పాఠశాలలు, 44 వేల ప్రైవేటు పాఠశాలలు నేడు తిరిగి ప్రారంభమయ్యాయి. మొదటి రోజునే విద్యార్థులకు ఆహ్వానం పలికేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు కొత్త విద్యా సంవత్సరంపై ఆశావహంగా ఉన్నారు.

**రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా**

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను వంద శాతం పాఠశాలలకు ప్రభుత్వం చేరవేసింది. దీంతో మొదటి రోజునుంచే విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి మొత్తం అందుబాటులోకి వచ్చింది. పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కర్నూలులోనూ కుప్పం ఫార్ములా...

**కర్నూలు :** 2024 ఎన్నికల వరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో టీడీపీ బాగా బలహీనంగా ఉండేది. అది ఎంతలా అంటే? 2019లో అసెంబ్లీకి, లోక్‌సభకు జిల్లా నుంచి అస్సలు ప్రాతినిధ్యమే లేనంత. ఇక జెడ్పీ, మున్సిపాలిటీల్లోనూ అదే పరిస్థితి. ఇక్కడ ఇంకో విచిత్రం ఏంటంటే? పార్టీ క్యాడర్ బలంగా వున్నా, కేవలం నాయకుల మధ్య విబేధాలు, వాళ్ళ మీదున్న వ్యతిరేకత లాంటి కారణాలతోనే టీడీపీ వెనుకబడింది. సుమారు రెండు దశాబ్దాల పాటు ఉమ్మడి జిల్లాలో టీడీపీ బలహీనంగానే కనిపించింది. కానీ? 2024 ఎన్నికలకు వచ్చేసరికి అనూహ్యంగా పుంజుకుంది తెలుగుదేశం. జిల్లాలోని మొత్తం 14 అసెంబ్లీ, రెండు లోక్‌సభ నియోజకవర్గాలకుగాను కూటమి12 అసెంబ్లీ, రెండు ఎంపీ సీట్లలో గెలిచింది. అందులో టీడీపీ వాటానే 11 అసెంబ్లీ , 2 ఎంపీ సీట్లు. దీంతో? ఇక పూర్వ వైభవం వచ్చినట్టేనని సంబరపడ్డారు ఇక్కడి తమ్ముళ్లు. కానీ ఇప్పుడు ఒక్కసారి రెండేళ్ళ వెనక్కి తిరిగి చూసుకుంటే? మొత్తం తేడాతేడాగానే కనిపిస్తోందట. పరిస్థితి మళ్లీ అధ్వాన్నంగానే మారుతోందన్నఅభిప్రాయం టీడీపీ వర్గాల్లోనే బలపడుతోంది. అందుకు కూటమి పార్టీల మధ్య సమన్వయ లోపం ఒక కారణం అయితే టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో నేతల తీరు మరో కారణం అంటున్నారు. శాసనసభ్యుల తీరు పార్టీకి తీరని నష్టం కలిగించేలా ఉందన్న వాదన బలపడుతోంది. కొందరు ఎమ్మెల్యేలు నిత్యం వివాదాల్లో చిక్కుకోవడం, నియోజకవర్గాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, భూ కబ్జా ఆరోపణలు, అక్రమ రిజిస్ట్రేషన్లతో భూములు సొంతం, దౌర్జన్యాలు, అనుచరుల ఆగడాలు వెరసి కూటమి ప్రభుత్వానికి మరకలు అంటుకునేలా చేస్తున్నాయన్నది కేడర్ వాయిస్. వీటన్నిటికీ మించి ఎమ్మెల్యేలు, ఇతర నేతలు, కార్యకర్తల మధ్య సమన్వయం లేకపోవడం, కొన్ని నియోజకవర్గాల్లో సీనియర్ నేతలు పార్టీని వీడిపోవడం, దూరంగా ఉండడం లాంటివి నష్టం కలిగిస్తున్నట్టు చెబుతున్నారు. ఆలూరు, మంత్రాలయం, ఆదోని, ఎమ్మిగనూరు, నందికొట్కూరు, డోన్, నంద్యాల, ఆళ్లగడ్డ, శ్రీశైలం నియోజకవర్గాల్లో సమస్యలు అధికంగా ఉన్నాయట. దీంతో.. ఇప్పుడు ఆయా నియోజకవర్గాల్లో కూడా కుప్పం ఫార్ములాను అప్లయ్ చేస్తారా అంటూ తాజా చర్చలు జరుగుతున్నాయి. తన సొంత నియోజకవర్గం కుప్పంలో పార్టీ నేతలు గాడి తప్పుతున్నారని గుర్తించిన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నియోజకవర్గ వ్యవహారాలను చూస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను ఉన్నఫళంగా బాధ్యతల నుంచి తప్పించడం హాట్ టాపిక్ అయింది. దాంతో.. గాడి తప్పుతున్న కర్నూలు వ్యవహారాలను కూడా అదే స్పీడ్‌తో, అంతే స్ఫూర్తితో సెట్ చేస్తారా అంటూ మాట్లాడుకుంటున్నాయి పార్టీ వర్గాలు. పార్టీని చక్కదిద్దేందుకు చంద్రబాబు తన నియోజకవర్గం నుంచే ఆపరేషన్ ప్రారంభించారని, జిల్లాలోనూ ఆ ఫార్ములాను అమలు చేస్తే బాగుంటుందని కొందరు అంటుంటే? అలా చేస్తారా అంటూ క్వశ్చన్ మార్క్ ఫేస్ పెట్టేవాళ్ళు మరికొందరు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను. 8 నుంచి 10 చోట్ల అంతర్గత సమస్యలతో సతమతం అవుతోంది టీడీపీ.



# పోరాటాల భోగి

చార్మింగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పానిండియా పిరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకత్వంలో కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం కళాదర్శకుడు కిరణ్‌కుమార్ మన్నె ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ నేతృత్వంలో తెరకెక్కిస్తున్న ఈ పోరాట సన్నివేశాలు ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని అందిస్తాయని, శర్వానంద్ తన రిస్కీ స్టంట్లతో సరికొత్త కోణాన్ని తెరపై ఆవిష్కరించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. 20రోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో సినిమాకు చెందిన కీలక భాగం పూర్తి కానున్నది. 1960ల నేపథ్యంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతున్నదని, శర్వా కెరీర్‌లోనే చెప్పుకోదగ్గ సినిమాగా ఇది నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ ఆరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# సత్యదేవ్ సాహసం.. రావు బహదూర్ టీజర్ రిలీజ్



సత్యదేవ్ హీరోగా వస్తోన్న లేటేస్ట్ మూవీ రావు బహదూర్. ఈ చిత్రాన్ని దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు. గతంలో ఆయన డైరెక్ట్ చేసిన 'కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలు టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. మహేశ్‌బాబు, నమ్రతా శిరోద్కర్ సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటైర్టైన్మెంట్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుంది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో సత్యదేవ్ రోల్ చూస్తుంటే విభిన్నంగా ఉండనుందని తెలుస్తోంది. డిఫరెంట్ లుక్స్‌లో సత్యదేవ్ అదరగొట్టేశారని అర్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో సత్యదేవ్ పాత్ర సరికొత్తగా ఉండనుందని టీజర్‌తోనే స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, కునాల్ కౌశిక్, మాస్టర్ కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది.

# నాగ్ 'సోగ్గాడే' సీక్వెల్ వాయిదా?.. ట్రాక్‌లోకి కింగ్ 100వ చిత్రం



కింగ్ అక్కినేని నాగార్జున ప్రతిష్టాత్మక 100వ చిత్రాన్ని 2027 సంక్రాంతి బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో గతంలో అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించిన 'సోగ్గాడే చిన్ని నాయన' సీక్వెల్ ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లు ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం. రా కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ అండ్ మనీ హీస్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న నాగ్ 100వ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తయింది. ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు 'జైలర్ 2', 'విశ్వంభర', 'స్వయంభు' వంటి భారీ పాన్-ఇండియా చిత్రాలు విడుదలకు క్యూ కట్టడంతో, వాటితో పోటీ పడకుండా నేరుగా సంక్రాంతి సీజన్‌లో రావడమే మంచిదని నాగార్జున భావిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో చాలా కాలం తర్వాత ఈ చిత్రంలో నాగార్జున సరసన టబు నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యంగ్ డైరెక్టర్ అయినప్పటికీ రా కార్తీక్ ఈ పీరియాడిక్ కథను, నాగార్జున విభిన్న షేడ్స్ లుక్‌ను అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో నాగ్ లుక్ కోసం 'డీ-ఏజింగ్' టెక్నాలజీని కూడా వాడుతున్నారట. దసరా కానుకగా ఈ సినిమా ఫస్ట్ టీజర్ వచ్చే అవకాశం ఉంది.

# వెంకీమామ-అనిల్ రావిపూడి కాంబో.. బీచ్‌లో క్రేజీ అప్‌డేట్



ప్రతి సంక్రాంతికి హిట్ కొడుతున్న టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఈ ఏడాది కూడా మనశంకరవరప్రసాద్‌గారు మూవీతో సూపర్ హిట్ అందుకున్నారు. చిరంజీవి- వెంకీతో కలిసి ఫుల్ ఎంటర్‌టైన్ చేశారు. వీరిద్దరి కాంబోలో బాగానే వర్కవుట్ అయింది. ఇద్దరు స్టార్స్‌ను తీసుకుని కామెడీ ఎంటర్‌టైనర్ తెరకెక్కించడం ఒక్క అనిల్ రావిపూడికే సాధ్యమని టాలీవుడ్ సినీ ప్రియులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా మరోసారి టాలీవుడ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సంక్రాంతికి వస్తున్నాం అంటూ వెంకీమామతో బ్లాక్‌బస్టర్ కొట్టిన అనిల్.. మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు వచ్చేస్తున్నారు. వెంకీతో పాటు కల్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ స్క్రిప్ట్ దాదాపు రెడీ అయిపోయింది. త్వరలోనే ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలోనే అనిల్ రావిపూడి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంచుకున్నారు. ఈ విషయాన్ని రోటీన్‌గా కాకుండా చాలా క్రేజీగా అనౌన్స్ చేశారు. వివాహ భోజనంబు చిత్రంలోని సుత్తి వీరభద్రరావు, బ్రహ్మానందం మధ్య బీచ్‌లో జరిగే ఓ సన్నివేశాన్ని రీక్రియేట్ చేశారు. ఈ వీడియో చాలా ఫన్నీగా ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఆ సినిమాలో లాగే బీచ్‌లో జీవీ ప్రకాశ్‌ను ఇసుకలో పూడ్చి మరి మ్యూజిక్ కంపోజ్ చేయించారు. ఆ తర్వాత పాటల రచయితగా అనంత శ్రీరామ్ పని చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే అప్‌డేట్స్‌తో అనిల్ రావిపూడి సరికొత్తగా దూసుకెళ్తున్నారు. దీంతో వెంకీ మామ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# ప్రియదర్శి హీరోగా సుకుమార్, బన్నీవాస్ సినిమా

టాలీవుడ్‌లో ఇంట్రెస్టింగ్ కాంబో రెడీ అవుతున్నది. పానిండియా దర్శకుడు సుకుమార్, ప్రముఖ యువ నిర్మాత బన్నీ వాస్ కలిసి ప్రియదర్శి హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడెవరు? ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరు? అనే విషయాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రానున్న ఈ కొత్త సినిమా.. సినీ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# గ్రామీణ కథతో డైరెక్షన్

హీరో కిరణ్ అబ్బవరం దర్శకుడిగా మెగాఫోన్ పట్టారు. ఆయన హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న కొత్త సినిమా చిత్రీకరణ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. దేవిక భట్ హీరోయిన్‌గా నటించనున్న ఈ చిత్రంలో శరత్‌కుమార్, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సుధాకర్ చాగంటి ఈ సినిమాను నిర్మిస్తుండగా సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫ్రీ లుక్ తరహాలో శుక్రవారం ఈ సినిమా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'ఏక్ దమ్ బిందాస్ పకానే వాలే' అన్నది ఈ సినిమా ట్యాగ్‌లైన్. "దర్శకుడిగా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్ కథను సిద్ధం చేశారు కిరణ్ అబ్బవరం. ఈ చిత్రానికి కిరణ్ కథారచయితగా, హీరోగా, స్క్రీన్ ప్లే రైటర్‌గా, దర్శకుడిగా చేస్తున్నారు. యూత్‌ను, కుటుంబ ప్రేక్షకులను మెప్పించే ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కెమెరా: విశ్వాస్ డేనియల్.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,